సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 9 మే 2024 పేజీలు 10

## నరేంద్ర మోడీ మూడోసారి
# ప్రధాని కావడం ఖాయం





● బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ● వీరభద్ర సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ● దేశమంతా మోడీ నామమే ● కమలం గుర్తుకు ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మాణం ● ఈటలకు మద్దతు తెలిపిన సంఘం సభ్యులు ● ప్రజావేదికైనా ధర్నా చౌక్ ఎత్తివేస్తే కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎత్తివేశారు ● అందుబాటులో ఉంటా ఆశీర్వదించి గెలిపించండి

జవహర్ నగర్, మేజర్‌న్యూస్ ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, మూడో సారి నరేంద్రమోదీ ప్రధాని కావడం ఖాయమని మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. బుదవారం జవహర్‌నగర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో

మిగతా 2లో

## శిథిలావస్థలో ఉన్న గృహాలను సర్వే చేసి
# నివేదిక ఇవ్వాలి
### జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): శిథిలావస్థలో ఉన్న గృ హాలను సర్వే చేసి నివేదిక ఇవ్వాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ టౌన్ ప్లానింగ్ అధికారులను అదేశించారు. బుధవారం కమిషనర్ టౌన్ ప్లానింగ్ సిసిపితో కలిసి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులతో మాన్సూన్ ప్రిపేరెడ్నెస్ పై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. నగరంలో వర్షాలా కరణంగా ఎలాంటి ప్రమాద సంఘటనలు జరగకుండా ఉండేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను అదేశించారు. సర్కిల్ వారీగా శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలను గుర్తించాలని వాటి విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సెల్లార్ లను గుర్తించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. శిథిలావస్థకు చేరిన నిర్మాణాలు, ప్రహరీ గోడలు, సెల్లార్ ల తవ్వకం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకునేలా సంబంధిత నిర్మాణదారులకు సూచించాలని, అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలం అయితే వారే భాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. తమ తమ సర్కిళ్ల పరిధిలో ప్రమాదాలు జరగకుండా తీసుకున్న చర్యలతో పాటు శిథిలావస్థకు చేరిన నిర్మాణాల పట్ల పూర్తి నివేదిక ను ఈ నెల 18వ తేదీ లోగా అందజేయాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం లో గుర్తించి, తీసుకున్న చర్యలు, ఈ సంవత్సరం లో గుర్తించి తీసుకోబోయే ముందస్తు చర్యల పై పూర్తి నివేదిక అందజేయాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశించారు. ఈ విషయంలో సిసిపి తగు చర్యలు తీసుకోవాలి కమిషనర్ ఆదేశించారు.

# పరిమితులను మించి నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ పరిధిలోని పలు డివిజన్లలో పరిమితులను పక్కన పెట్టి నిర్మాణదారులు ఇష్టానుసారంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. పట్టణ ప్రణాళిక విభాగం, అధికారులు ఎన్నికల సందర్భంగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోని సందర్భంగా నిర్మాణదారులు చోటామోటా స్థానిక నాయకులను అడ్డం పెట్టుకొని అక్రమ కట్టడాలలు, కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఎన్నికల తరువాత అయినా పరిమితులను మించి నిర్మిస్తున్న నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## సుబ్రహ్మణ్యం నగర్‌లో
# పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా, మేజర్ న్యూస్. డాక్టర్‌ఎఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని సుబ్రమణ్యం నగర్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటిం చారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్ర కురిసిన వర్షానికి డ్రైనేజీ పొంగి ఇంట్లోకి రావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. కరెంటు స్తంభాలకు దూ రంగా ఉండా లని ఆయన సూచిం చారు. డ్రైనేజీ వ్యవస్థ ద్వారా ప్రజలు చాలా ఇబ్బంది పడుతు న్నారని ఆయన దృ్వాఎష్టికి తీసుకెళ్లగ త్వరలో సమస్య పరిష్కా రానికి కృ్వాఎషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్య దర్శి కుమార స్వామి రాజీ రెడ్డి ,రహీమ్ ,సాయి రెడ్డి, కాలనీ వాసులు నాగేందర్, శ్రీహరి గౌడ్ ,దాసు ,రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావడం ఖాయం

**మొదటి పేజీ తరువాయి :**వీరభద్ర సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఈటల ముఖ్య అతిధిగా హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలోని బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీత వేస్తుందన్నారు. నరేంద్రమోడి పేదప్రజలందరికి అండగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని తెలిపారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన మోదీ నేడు ప్రధానిగా సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. దేశమంతా మోడీ నామమే పలుకుతున్నారని పేర్కోనానరు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంధీరా పార్క్ ధర్నా చౌక్ ఎత్తివేస్తే అదే ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న తాను కుల, ప్రజా సంఘాలు ఉన్నాయి వారి సమస్యల కోసం కొట్లాడతాయని ఎత్తివెయవద్దని కేసీఆర్‌కు చెప్పిన వినిపించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినాయకత్వం తీసుకున్న ఒట్టెద్దు పోకడల నిర్ణయాల వల్లే కేసీఆర్ పార్టీ ఫాంహౌస్‌కే పరిమితమైందని విమర్శించారు. అమలు కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచిందని మండిపడ్డారు. ధర్నా చౌక్ ఎత్తివేసిన కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఎవిదంగా ఎత్తివెశారో అదే విదంగా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలకు ఓటు అనే ఆయుదంతొ బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. కుల సంఘాల ప్రతినిధులతో అసెంబ్లీ వేదికగా సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. హస్టల్‌లో ఉన్న విద్యార్థులకు సన్నబియ్యం పథకం తీసుకవచ్చానని, పేద వర్గాల సమస్యలు తెలిసిన వాడిగా మీముందుకు వచ్చానని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కమలం గుర్తుకు ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మాణం చేసినట్లు ఆసంఘం ప్రతినిధులు తెలిపారు. ఈకార్యక్రమంలో జాతీయ వంశరాజ్ కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పల్లె సత్యంవంశరాజ్, వీరభంధ్ర సంఘం సభ్యులు వీరస్వామి, యాదగిరి, కర్రి సురెందర్, సంఘం సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు వివాహ వార్షికోత్సవ వేడుకలు



నల్లకుంట, మేజర్ న్యూస్: సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం సాయిబాబా సంస్థాన్ దేవాలయం లో పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ బద్ధంగా అర్చనలు జరిపారు. పండితులు మంగళ శాసనాలు,వేద మంత్రాలతో నర్సింగ్ రావు దంపతులను ఆశీర్వదిం చారు.అన ంతరం కుటుంబ సభ్యుల మధ్య కెక్ కటింగ్ సంబరాలు ఘనంగా జరిగాయి.

# హిమాయత్ నగర్‌లో కాంగ్రెస్ ప్రచార హోరు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ గెలువు కోసం కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి, సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ లు తీవ్రంగా ప్రచారం సాగిస్తున్నారు . కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉదయం .. సాయంత్రం వేళలో ప్రచారం జోరుగా, హుషారుగా కొనసాగుతుంది. కరపత్రాలు, హస్తం గుర్తులతో ఇంటింటికి తిరుగుతూ దానం నాగేందర్ కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రధానంగా బీసీలు ఎక్కువగా ఉన్న బస్తీలలో కాంగ్రెస్ కు బ్రహ్మరథం పడుతున్నారు. అభ్యర్థి బీసీ నేత కావడంతో ఒక్క ఓటు తప్పిపోకుండా హస్తం గుర్తుకే వేస్తామని బీసీలు ముక్తకంఠంతో చెబుతున్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో హిమాయత్ నగర్ డివిజన్ నుంచి దానం నాగేందర్ కు అత్యధిక మెజారిటీ ఇస్తామని బీసీ ఓటర్లు వెల్లడించారు. బీసీ కుల సంఘాలు సైతం తమ బస్తీల్లో మీటింగులు పెట్టుకొని కార్పొరేటర్ కు హామీలు ఇస్తున్నట్లుగా జోరుగా ప్రచారం జరుగుతుంది. కుల సంఘాలను కూడగట్టడంలో సీనియర్ నాయకులు రామన్ గౌడ్ తన చాణిక్యతను ప్రదర్శిస్తున్నాడు. కాంగ్రెస్ నాయకులను డివిజన్లోని అన్ని బస్తీలు కవర్ అయ్యేలా ప్రతిరోజూ వ్యూహాలను రచిస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాడు. నాయకులందరినీ ఏకతాటిపైకి తెచ్చి బస్తీలలో కాంగ్రెస్ జెండాలతో కోలాహలాన్ని సృష్టిస్తున్నాడు. ప్రజలంతా బీసీ నాయకుడు దానం నాగేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రచార జోరుకు ప్రత్యర్థి పార్టీలు అస్త్ర సన్యాసం



చేశాయని తెలిపారు. మరో ఐదు రోజులు మాత్రమే ప్రచారం ఉన్నందున పార్టీ అభిమానులు కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చి అభ్యర్థి విజయం కోసం ప్రచారం నిర్వహించాలని రామన్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం జనార్ధన్ వాడ, ఆదర్శ బస్తీ ,దత్త నగర్ లలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు నయీమ్, సర్ప రాజ్, అశోక్, ప్రసాద్, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ జన సందోహం మధ్య రాజేందన్రగర్‌లో కొండా రోడ్ షో



హైదరాబాద్, 8 మే 2024: భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. బుధవారం సాయంత్రం ఆయన రాజేంద్రనగర్ లో రోడ్ షో నిర్వహించారు. రాజేంద్రనగర్ మణికొండ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన రోడ్ షోలో వేలాదిమంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ విజయాన్ని అందుకోబోతుందని, చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్లో రెండు లక్షల కోట్ల మెజారిటీతో తాను విజయం సాధించబోతున్నానని ఆయన చెప్పారు. దేశ ప్రజలందరి ఆకాంక్షను నెరవేర్చడంలో సంక్షేమం అందించడంలో నరేంద్ర మోడీ విజయం సాధించారని అందుకనే ఆయనను మరోసారి ప్రధానమంత్రిని చేసేందుకు యావద్దేశం మొత్తం ఎదురు చూస్తుందని అన్నారు. కాంగ్రెస్ మతతత్వ పార్టీ అని ఆ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి 4 లక్షల ముఖ్యమైనటి ఓట్లు తన వెంట ఉన్నాయని చెప్పుకుంటూ కొన్ని వర్గాల ప్రజలను కించపరుస్తున్నారని ఆయన ఆరోపించారు. కబ్జా కోరైనటువంటి రంజిత్ రెడ్డిని చేవెళ్ల ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. రోడ్ షోలో రాజేంద్రనగర్ బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రముఖ యూనివర్సిటిలో ప్రవేశాలు

THAPAR INSTITUTE
OF ENGINEERING & TECHNOLOGY
(Deemed to be University)

సోమాజిగూడ/మేజర్ న్యూస్: థాపర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (డీమ్డ్ యూనివర్శిటీ) వారు 2024 విద్యా సంవత్సరానికి బి.ఈ , బి.టెక్ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. 2024 జే.ఈ .ఈ మెయిన్ ఆల్ ఇండియా ర్యాంక్ మరియు గ్రేడ్ 12వ పి.సి.ఎం మెరిట్ ఆధారంగా అడ్మిషన్లు జరుగుతాయి. 10వ తరగతి తర్వాత మూడేళ్ల వ్యవధి కలిగిన డిప్లమా లేదా 12వ తరగతి తర్వాత రెండేళ్ల డిప్లమా కోర్సులు కనీసం 60% (షె.కు/షె.తె లకు 55%) లేటరల్ ప్రవేశాలు పొందవచ్చు. వివిధ బ్రాంచీలలో 3,000 పైబడిన సీట్లను థాపర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ విద్యా సంస్థ అందిస్తునది. ఆరు దశాబ్దాల పరిశోధనా నైపుణ్యం అనుభవం కలిగి భారతదేశంలోని ప్రధాన ఇంజనీరింగ్ సంస్థలలో (నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్వర్క్) 20వ స్థానం కలిగి ఉన్నది. టి.ఐ.ఈ .టి విద్యా ప్రామాణికత ఆశించే ఇంజినీరింగ్ ఔత్సాహికులు కోరుకునే ఉత్తమ స్థానం. ఈ సంస్థ టి.ఐ.ఈ .టి విద్యా వైవిధ్యత పట్ల అంకితభావం కలిగి, అర్హమైన విద్యార్థులకు మెరిట్ మరియు సగటు స్కాలర్షిప్లను అందించుటకు మద్దతు కల్పిస్తుంది. ఉన్నత విద్యను సాకారం చేసుకోవాలి అనుకునే వారికి ఉత్తమ గమ్యస్థానం థాపర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ. అంతేకాక ఇంటర్నేషనల్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్ () ద్వారా ట్రినిటీ కాలేజ్ డబ్లిన్, యూనివర్శిటీ ఆఫ్ క్వీన్స్లాండ్, వర్జీనియా టెక్, టెల్-అవీవ్ యూనివర్శిటీ మరియు న్యూ సౌత్ వేల్స్ వంటి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ భాగస్వామి విశ్వవిద్యాలయాలకు విద్యార్థులు మారేందుకు మంచి అవకాశాలు కల్పిస్తుంది. ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశాలు సందర్భంగా థాపర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ పద్మకుమార్ నాయర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ అంశాలలో కాలానుగుణంగా వస్తున్నమార్పులు మరియు వాటి వలన సంభవించు ప్రాముఖ్యతల గురించి వివరించారు. విద్య ద్వారా పరివర్తన పొందటం, మేధస్సును పెంచుకోవటం , తద్వారా జీవిత గమనం పట్ల అవగాహన పొందటకు విద్యార్థులకు ప్రేరణ కలిగించాలని ఆయన అంటారు.

# గన్ ఫౌండ్రీలో బీజేపీ నాయకుల సంబరాలు

## బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్న నాయకులు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో బిజెపి తన సత్తాను చాటిందని తెలువుతూ గన్ ఫౌండ్రీలో బిజెపి నాయకులు సంబరాలు జరువుకున్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు, విద్యావంతులు బిజెపి వైపే ఉన్నారు అనే విషయం రుజువైందని చెప్పారు. ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధాని అవుతున్నారని అన్నారు. బిజెపికి దేశంలో తిరుగు లేదని పోస్టల్ బ్యాలెట్ తో పాటు సాధారణ ఓటర్లు కూడా మోడీ నాయకత్వానికి ఓటేస్తారని ఆనందంతో ప్రకటించారు. బిజెపి జిందాబాద్... మోడీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీశ్వ ఓం ప్రకాష్, కార్పొరేటర్ డాక్టర్ సురేఖ, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదర్ థెరిసా ఫౌండేషన్ వారిచే రెడ్ క్రాస్ దినోత్సవం : చేపూరి శంకర్ సేవలను కొనియాడిన ఆకృతి సుధాకర్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅన్ని దానాలలో రక్తదానం అతి పవిత్రమైనదని ఆకృతి సంస్థ అధ్యక్షులు ఆకృతి సుధాకర్ అన్నారు. వనస్థలిపురం వైదేహినగర్‌లో మదర్ థెరిస్సా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆకృతి సుధాకర్ ముఖ్య అతిధిగా హాజరై ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనేది భారతదేశంలో కాదు ప్రపంచంలోనే ఎక్కడ రక్తహీనత ఉన్న తలసేమియ ఎక్కడ రక్తం కావాలన్నా ఏకైక సంస్థ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అన్నారు. రక్తం కోసం నేడు ఎంతో మంది ఎదురు చూస్తున్నారని, ఎంతో మంది రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.అలాంటి వారి కోసం రక్తదానం చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. అందులో బాగంగా మదర్ తెరిస్సా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ చేస్తున్న సేవలు హర్షణీయమని ఆకృతి సుధాకర్ తెలిపారు. ముఖ్యంగా కరోనా సమయంలో అతను చేసిన సేవలు మరువలేనివన్నారు. పరోపకారాన్ని భుజానికెత్తుకొని గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో మందికి సహాయ సహకారాలు అందించడంతో పాటు రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్త సేకరణ చేయడం మామూలు విషయం కాదన్నారు. రక్తదానం దానం ద్వారా ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్న శంకర్ సేవలు స్పూర్తి దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు ఆకృతి సుధాకర్, అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేపూరి రాజు చైతన్య, కురుమిద్ద అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి జరగాలంటే అందుబాటులో ఉండే అభ్యర్థిని గెలిపించాలి : ఎంఎల్‌ఏ సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంటు భారస పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా ఈ రోజు సరూర్ నగర్ ప్రియదర్శిని పార్కు నందు అభ్యర్థిచే కలసి పార్క్ నందు పలువురు వాకర్స్ ను కలిసి వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న పార్కులు దేశంలో మరెక్కడా లేవని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి పార్కును మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. పార్కు లోపలికి రాగానే ముందు ఒక ఆకర్షణీయమైన నెమలి నిర్మించడం జరిగింది అని గుర్తు చేశారు. సేద తీరడానికి వచ్చే వారు కూర్చోవడానికి రెండు గజిబులు కూడా నిర్మించడం జరిగింది అని, ఓపెన్ జిమ్స్, మూత్రశాలల ఆధునికరణ తదితర పనులు చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో పక్కన ఉన్న చెరువును మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఎప్పుడు అందుబాటులో ఉండే రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో లింగోజిగూడా డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, తోట రాజశేఖర్, భాస్కర్ గంగపుత్ర, జగన్నాథ్ రెడ్డి, కుమార్, టీంకు, ఆశిష్, రవి, శ్రీధర్ మరియు పలువురు వాకర్స్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియాపై కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్లో అవగాహన కార్యక్రమం

హైదరాబాద్, మేజర్ న్యూస్: రిజల్యూషన్ సెంటర్ ఆఫ్ ఫీటల్ మెడిసిన్ మార్గం ఫౌండేషన్ సహకారం తో, తలసేమియా డే సందర్భంగా బుధవారం కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ ఆడిటోరియంలోతలసేమియా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ ఆర్.వి. కర్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తలసేమియా వ్యాధి బారాన్ని తాగించేందుకు ప్రభుత్వం స్క్రీనింగ్ సేవలను టి-డయాగ్నస్టిక్ సెంటర్లలో ఉచితంగా నిర్వహిస్తుందని తెలిపారు. తలసేమియా అనేది బలహీనపరిచే రక్త రుగ్మత అని, ఈ పరిస్థితుల్లో హిమోగ్లోబిన్ అణువులు సరిగ్గా ఏర్పడవని, మైనర్ తలసేమియాలో తేలికపాటి రక్తహీనత ఉంటుంది, ప్రధాన తలసేమియాలో తీవ్రమైన రక్తహీనతతో జీవితాంతం రక్తమార్పిడి అవసరమన్నారు. అనంతరం కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ. వి. గురవా రెడ్డి మాట్లాడుతూ, తలసేమియా వల్ల కలిగే హిమోగ్లోబినోపతి, రక్తహీనత గురించి వైద్యులందరూ తెలుసుకోవాలని, ప్రతి ఒక్కరు తలసేమియా స్క్రీనింగ్ పరీక్షలు చేయంచుకునేలా ప్రోతహించాలాన్నారు. పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని మాట్లాడుతూ, తలసేమియా నిర్మూలన కు ప్రజల్లో లోతుగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. పీడియాట్రిక్ హెమటో-ఆంకాలజిస్ట్ డాక్టర్ రమణ దండమూడి మాట్లాడుతూ తెలుగు హిమోగ్లోబినోపతితో బాధపడుతున్న పిల్లలతో కలిసి పనిచేసిన తన అనుభవంతో తలసీమియా తో బాధపడుతున్న పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయడంతోపాటు సమాజంగా వారికి ఎలా సాయం చేయవచ్చు వివరించారు. తల సేమియా వ్యాధిగ్రస్తులు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి నీలఫోర్ హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ ఉషారాణి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని తెలంగాణ ఐఏపీ కోశాధికారి డాక్టర్ ఆర్ ఎస్ వి శ్రీకృష్ణ తెలిపారు. గత నెల రోజులుగా వైద్యులు అనేక విద్యాసంస్థలకు వెళ్లి తల సేమియా గురించి అవగాహన కల్పించడమే కాకుండా, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ను కల్పించినట్లు రిజల్యూషన్ సెంటర్ ఆఫ్ ఫీటల్ మెడిసిన్ డైరెక్టర్ డాక్టర్ చిన్మయి రాత తెలిపారు. కార్యక్రమంలో మర్గం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ నాబాత్ లక్ష్యాన్ని తదితరులు పాల్గొన్నారు.




### మరో వందేళ్ల బంగారు భవిష్యత్ కోసం బీజేపీకి ఓటేద్దాం

#### ఈటల రాజేందర్ గెలుపు ఖాయం : పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్



అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకటపల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ కె ఎస్ నగర్, రాణా ప్రతాప్ నగర్, వాసవి కళ్యాణ మండపం లో మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కై బిజెపి మేడ్చల్ జిల్లా సెక్రెటరీ వులి గోల్ల శ్రీనివాస్ యాదవ్ డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేశ ప్రగతిని చూసి ప్రజలంతా బీజేపీ పార్టీకే మద్దతు తెలువుతున్నారని అన్నారు. అల్లాపూర్ డివిజన్లోని ఈటల రాజేందర్ పట్ల మంచి స్పందన ఉందని తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయామని ధీమా వ్యక్తం చేశారు. స్థానికులను కమలం వువ్వు గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేందర్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాజరైన వెంకట్ రెడ్డి సునీల్ జాదవ్ కృష్ణంరాజు రాజేందర్ పాల్గొన్నారు

### రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్..మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలువు ఖాయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా డివిజన్ సాయి బాబా నగర్ బూత్ నంబర్ 35,36,37 లల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, బంక వెంకటేష్, దామోదర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరులో కొండా సంగీత రెడ్డి ఎన్నికల ప్రచారం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లో ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి ప్రచారాన్ని ఉరకలెత్తిస్తున్నారు. బుధవారం ఉదయం ఆమె చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని మొదలుపెట్టారు. గ్రామంలోని ప్రతి ఒక్కరిని కలుస్తూ మే 13న కమలం వువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి రెండు లక్షల భారీ మెజారిటీతో పార్లమెంట్ లో అడుగుపెట్టబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. అటు నరేంద్ర మోడీ ఇటు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇద్దరు కూడా ప్రజా నాయకులని, స్వార్థంతో అవినీతి రహిత పాలన అందిస్తారని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను చేవెళ్లలో విజయవంతంగా అమలు చేయడానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం అనివార్యమని సంగీతా రెడ్డి చెప్పారు. ఈ ప్రచారంలో చేవెళ్ల బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ బతుకుల్లో మార్పు రాలేదు

### తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై




హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణలో ప్రభుత్వ మారిన ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారు భారతీయ జనతా పార్టీ తమిళనాడు అధ్యక్షులు అన్నామలై. గచ్చిబౌలి సంధ్యా కన్వెన్షన్ సెంటర్లో ఫోరం ఫర్ ఐటీ ఎంప్లాయిస్ () ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నామలై సాఫ్ట్ వేర్ ఉద్యోగులతో లెట్స్ యునైట్ వికసిత్ భారత్ పేరుతో ముఖాముఖి అయ్యారు. ఈ క్రమంలోనే ఆయన తెలంగాణ ప్రభుత్వం పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఐదు నెలల క్రితం తెలంగాణలో ప్రభుత్వం మారినప్పటికీ ప్రజల జీవన విధానంలో, అవినీతి పాలనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. అవినీతిలో, ప్రజలను దోచుకోవడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్య ఎలాంటి తేడా లేదని అన్నామలై అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ముందు చూపు, దార్శనికతతో మన దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని ఆయన చెప్పారు. అవినీతికి తావు దేశంలో లేకుండా పాలన అందిస్తున్న ఘనత భారతీయ జనతా పార్టీకి మాత్రమే దక్కిందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు సేవ చేయాలనే తపన ఉన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించాలని అన్నామలై కోరారు.

**మోదీతోనే దేశాభివృద్ధి – కొండా**

నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ సర్కారులోనే దేశాభివృద్ధి ఉందన్నారు ఆ పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. నరేంద్ర మోదీ తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలతో ప్రభుత్వరంగ బ్యాంకులన్నీ లాభాల బాటలో పయనిస్తున్నాయని చెప్పారు. త్వరలోనే భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో మూడవ స్థానానికి చేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, విశ్వేశ్వర్ రెడ్డి గారి సతీమణి సంగీతా రెడ్డి. ఆయన సోదరి అనితా రెడ్డి, పలువురు బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### దేవాలయాల భూముల కబ్జాదారులకు ఓటుతో బుద్ధి చెప్పాలి

#### - రాష్ట్రీయ వానర సేన



హైదరాబాద్, మేజర్ న్యూస్: రాష్ట్రంలో దేవాలయాలను కబ్జా చేస్తూ వాటి భూములపై కన్నేసిన దుర్మార్గ రాజకీయ నాయకులకు సార్వత్రిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని రాష్ట్రీయ వానర సేన ఆలయ భూముల కాపలాదారులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐఎస్ సదన్ లోని వినాయక నగర్ కాలనీలో ఉన్న వినాయకుడి ఆలయంలో స్వామి కమలానంద భారతి గురూజీ, రాష్ట్రీయ వానర సేన రాష్ట్ర అధ్యక్షుడు రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి కమలానంద భారతి గురూజీ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో దేవాలయ భూములకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఫిలిం నగర్ లో హనుమాన్ ఆలయాన్ని రాత్రికి రాత్ర ధ్వంసం చేసి ఆ భూమిని కబ్జా చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల ఓటర్లంతా రంజిత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని స్వామి కమలానంద భారతి పిలుపునిచ్చారు. రాష్ట్రీయ వానర సేన అధ్యక్షులు రామ్ రెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని దేశాన్ని రక్షిస్తున్న వ్యక్తులను ఎన్నుకొని దేవాలయాల రక్షణకు కలిసి రావాలని ఆయన కోరారు. క్రిస్టియన్ చర్చిలు, కళాశాలలు, ముస్లిం వక్ఫ్ భూములకు రక్షణ కల్పిస్తున్న పాలకులు హిందూ దేవాలయాల విషయంలో చిన్న చూపు చూస్తున్నారని ఆరోపించారు. రంజిత్ రెడ్డి గతంలో బీఆర్ఎస్ లో ఉంటూ కోట్ల ఐదు రూపాయల దేవాలయ భూములను కబ్జా చేశారని ఆరోపించారు. వాటిని కాపాడుకోవడానికి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి మరోసారి ఎంపీగా పోటీ చేశారని అన్నారు. ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఫిలిం నగర్ దేవాలయ భూములు కబ్జా అవుతున్న నోరు మెదపని స్థానిక నాయకులకు త్వరలోనే తగిన బుద్ధి చెబుతామని రామ్ రెడ్డి హెచ్చరించారు. ఇక బిజెపి ధార్మిక సెల్ నాయకురాలు కరాటే కళ్యాణి మాట్లాడుతూ ఆలయ భూములను కబ్జా చేసిన రంజిత్ రెడ్డికి ఒక్క ఓటు కూడా వేయొద్దని పిలుపునిచ్చారు. త్వరలోనే రంజిత్ రెడ్డి తరహాలో ఆలయ భూములను కబ్జా చేసిన వారందరి పై రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని ఆమె హెచ్చరించారు. మీడియా సమావేశంలో పలువురు రాష్ట్రీయ వానర సేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే గాంధీ





చందానగర్,మేజర్ న్యూస్ : మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షంతో జలమయమైన లోతట్టు ప్రాంతాలను శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. అకాల వర్షాల కారణంగా ఏర్పడిన ఇబ్బందులను వెంటనే పరిష్కరించాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీనగర్లో జలమయమైన పలు ప్రాంతాలను ఆయన కార్పొరేటర్ శ్రీకాంత్తో కలిసి పరిశీలించి, సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈదురు గాలులకు రోడ్లపై కూలిన చెట్లను వీలైనంత త్వరగా తొలగించి, ఇబ్బందులను పరిష్కరించాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జలమయమైన ప్రాంతాల్లోకి ప్రజలు వెళ్లకూడదని తెలిపారు. ఎమ్మెల్యే వెంట చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, అధికారులు ఉన్నారు.

## నాంపల్లి నియోజకవర్గంలో బైక్ ర్యాలీ నిర్వహించిన బిజెపి సికింద్రాబాద్ నియోజకవర్గం అభ్యర్థి జి. కిషన్‌రెడ్డి



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః బి.జె.పి. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి జి. కిషన్‌రెడ్డి బుధవారం ఉదయం నాంపల్లి నియోజకవర్గంలో ఓపెన్ టాప్ జీవ్‌లో ఎన్నికల ప్రచారం,బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జి. కిషన్‌రెడ్డి మొదట ఎన్నికల ప్రచారాన్ని బి.జె.పి. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు ఎన్.గౌతంరావు,నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్,పార్టీ రాష్ట్ర సీనియర్ నేతలతోకల్సి గుడిమల్కాపూర్ తాళ్ళగడ్డలోని జైన్ దాదా వాడి దేవాలయంనుంచి ప్రారంభించి,అక్కడినుంచి జి. కిషన్‌రెడ్డి శారదానగర్ కాలనీ, మహవీర్ యాదవ్ నగర్,ప్రియ కాలనీ,సాయిబాబా దేవాలయం,శాంతినగర్, మందులగూడ,నవోదయ కాలనీ, భోజగుట్ట,వివేకానంద నగర్,హుడా కాలనీ, సంతోష్‌నగర్ పార్కు కాలనీ, సాయినగర్,అనుషా ఆసుపత్రి,ఎం.ఐ.జి.హెచ్. కాలనీ, శ్రీరాంనగర్,ఎల్.ఐ.సి. పార్కు,సెయింట్ అన్స్ కాలేజీ,పి.వి.ఎన్.ఆర్. ఎక్స్‌ప్రెస్ రోడ్డు పిల్లర్ నెం. 17,రేతిబౌలి,జాన్‌దార్‌నగర్,అయోధ్యనగర్ కాలనీ, సంతోష్‌నగర్ కాలనీ,అంబా గార్డెన్,హెరిటెజ్ స్టోర్,డిల్లీ స్వీట్ హౌజ్,మెరాజ్ సర్కిల్ చౌరస్తా, జేబా బాగ్ ఏ.బి.,సి.క్లాస్ బస్తీలు,విక్టోరియా హోటల్,న్యూ జేబాబాగ్,భవాని టెంట్ హౌజ్,జేమ్స్ స్కూల్,కుమ్మర్‌వాడి, లోథ్ బైరక్,సీనియర్ కేఫ్, సురజ్ గార్డెన్,,రాయల్ సీ హోటల్, కిషన్ నగర్, శ్యామ్‌నగర్, ఇందిరానగర్, దత్తాత్రేయనగర్, పెద్ద రథం,గ్యాస్ కంపెనీ,బైరక్,జేట్ కేఫ్, బోయిగూడ కమాన్, ఫీల్‌ఖానా,శ్రీమహదేవ్ హనుమాన్ మందిర్,కట్టా మైసమ్మ దేవాలయం, కోమటికుంట, కుర్మ బస్తీ, బజార్‌ఘాట్,ఏడుగుళ్లు,సుబాన్ బేకరి, కావేరి ఆటో పార్ట్స్, నాంపల్లి వ్యాయమాశాల స్కూల్, దేవిబాగ్ కోర్టు,జంగం బస్తీ, గోకుల్‌నగర్, లక్ష్మినగర్,ఆంధ్ర బ్యాక్, సెయింట్ ఆన్స్ స్కూల్, గోల్కొండ హోటల్, సైఫాబాద్ పి.జి. సైన్స్ కాలేజీ, ధోభి ఘాట్, వీర్‌నగర్, చింతల్‌బస్తీ ఫిష్ మార్కెట్,పెన్షన్ ఆఫీస్, ఖాజా మెన్షన పోలీస్ ఆఫీసర్స్ మెస్, నషీమన్ హోటల్,కాబా హాస్పిటల్,అహ్మద్‌నగర్‌లోని శాంతినగర్‌లోగల శ్రీరామ దేవాలయంలలో విస్తృతంగా జి. కిషన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం,బైక్ ర్యాలీ నిర్వహించి, మరోసారి భారత ప్రధానిగా నరేంద్ర మోడికే పట్టంకట్టాలంటే, కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు ఎన్. గౌతంరావు, నాంపల్లి నియోజవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్,బి.జె.పి. రాష్ట్ర నాయకులు, పార్టీ సీనియర్ నేతలు, నియోజకవర్గం నేతలు, అన్ని మోర్చాల నేతలు, డివిజన్ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫైన్‌ఆర్ట్స్‌లో వేసవి శిక్షణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ఃఫైన్‌ఆర్ట్స్-పెయింటి ంగ్ ,శిల్పం. ప్రింటింగ్ మేకింగ్‌లో 45 రోజుల శిక్షణ కార్యక్రమం పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రారంభమైంది. ఈనెల 15లోపు ఈ కోర్సులో చేరవచ్చునని నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ తల్లి రూపశిల్పి బీవీఆర్ చారి, మహేశ్.పాల్,వెంకట్,సురేశ్‌కుమార్ ఈమేరకు ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

## వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎండి సుదర్శన్ రెడ్డి





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జలమండలి పరిధిలోని పలు వాటర్ ఫిల్లింగ్ స్టేషన్స్ ను ఎండీ సుదర్శన్ రెడ్డి బుధవారం సందర్శించారు. కొండాపూర్, మాదాపూర్, అయ్యప్ప సొసైటీ, బంజారాహిల్స్, సోమాజిగూడ ఫిల్లింగ్ స్టేషన్స్ పరిశీలించి.. ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తున్న నీటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎండీ మాట్లాడుతూ.. ట్యాంకర్ బుకింగ్, డెలివరీ టైమింగ్స్ ను కచ్చితంగా లాగ్ బుక్ లో రాయా లన్నారు. 5 ఫిల్లి ంగ్ స్టేషన్స్ లోని ట్యాంకర్ డెలివరీకి సంబంధించిన ఇన్ అండ్ ఔట్ లాగ్ బుక్స్ తనిఖీ చేశారు. ట్యాంకర్లు, డ్రైవర్ల సంఖ్య, నీటి పరిమాణం తది తర వివరాల గురించి ఆరా తీశారు. రాత్ర సమయాల్లోనూ నీటి సరఫరా చేసి.. ట్యాంకర్ల డెలివరీ సమయాన్ని తగ్గించాలని సూచించారు. మరో 3 రోజులు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో.. అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆపరేషన్స్ డైరెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సూచించారు. నీటి కలుషిత నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వర్షం కారణంగా నీళ్లు నిలిచే ప్రాంతాల్లో డీసిల్టింగ్ చేయాలని చెప్పారు. మ్యాన్ హోల్స్ ఓవర్ ఫ్లో అవ్వకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీజీఎం టీవీ శ్రీధర్, జీఎం హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ సీఎం మోహన్ యాదవ్ పర్యటనను అడ్డుకుంటాం

## కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణలో ఏర్పాటు చేసిన యాదవ ఆత్మీయ సమ్మేళనానికి ఈరోజు ముఖ్య అతిథిగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ హాజరు కావడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఈ పర్యటనను అడ్డుకుంటామని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్ హెచ్చరించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... బిజెపి యాదవులను ఓటు బ్యాంకు రాజకీయంగా వాడుకుంటుందని అన్నారు. గత పదేళ్ల బిజెపి పాలనలో తెలంగాణ రాష్ట్రం నుండి యాదవులకి ఎలాంటి సముచిత స్థానం కల్పించలేదని అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ యాదవుల కంచుకోట అని, గతంలో సికింద్రాబాద్ లోక్ సభ స్థానంలో బండారు దత్తాత్రేయ, అంజన్ కుమార్ యాదవ్ గెలవడం జరిగిందన్నారు. ఈ లోక్సభ ఎన్నికల్లో యాదవులకు ఒక్క సీటు కూడా కేటాయించ లేదన్నారు. యాదవులకి కంచుకోటగా ఉన్న సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని ఈ ఎన్నికల్లో కేటాయించక పోవడంతో యాదవులకు అన్యాయం జరిగిందన్నారు. యాదవులకు సముచిత స్థానం కల్పించ డం లేదని, రాష్ట్రంలో బిజెపి యాదవులకు ఒక్క నామినేట్ పోస్ట్ కూడా కేటాయించలేదని మండి పడ్డారు. యాదవులకు తీవ్ర అన్యాయం చేస్తున్న బిజెపి ,ఓట్ల కోసం రాష్ట్రానికి రప్పిస్తున్న మోహన్ యాదవ్ పర్యటనను అడ్డుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ముదుపు సందీప్‌రెడ్డి

### కండువా కప్పి ఆహ్వానించిన మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు, పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి, బాలాజీనగర్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ముదుపు సందీప్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి, టి పిసిసి అధికార ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్‌ల సమక్షంలో చేరిన సందీప్‌రెడ్డికి టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముదుపు సందీప్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితుడనై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని, పార్టీ పటిష్టతతో పాటుఎ పార్లమెంట ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డి గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వింజమూరి శ్రావణ్‌రెడ్డి, మెట్టుపల్లి సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలిపే లక్ష్యంగా పని చేయాలి : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలిపే లక్ష్యంగా పని చేయాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలువునిచ్చారు. మంగళవారం ఏఐసీసీ అబ్జర్వర్ తమిళనాడు ఎంపీ జోతి మణి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బూత్ స్థాయి ఇంచార్జులతో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ అబ్జర్వర్ బండ్రు శోభారాణి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లతో కలిసి టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతి రెడ్డి మాట్లాడుతూ రానున్న నాలుగు రోజులు ఎంతో కీలకం అని, బూత్ స్థాయిలో ప్రతి ఓటరుని కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యావంతులు ప్రజాస్వామ్య పరిరక్షణకై కాంగ్రెస్ పక్షాన నిలవాలి : సీఎం రేవంత్ రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: దేశంలో ప్రస్తుతం నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో లౌకిక, ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడు కునేం దుకు మత సామరస్య పరిరక్షణ కొరకు విద్యా వంతులు– మేధావులు క్రియా శీల పాత్ర పోషించి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృాఎషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ పంచాయితీ రాజ్ ఎం ఏ కరీం,రిటైర్డ్ అధికారులు,స్వచ్ఛంద సంస్థల నాయకులు, న్యాయవాదులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం పాటుపడిన మహాత్మగాంధితో పాటు దేశాన్ని ఆర్థిక రంగంలో ముందుకు నడిపించిన మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు కొనసాగిన కాంగ్రెస్ ప్రధానులు దేశ ప్రగతికి, ప్రజలు సుభిక్షంగా ఉండడానికి ఎన్నో ప్రణాళికలు రచించి దేశాన్ని ముందుకు తీసుకెళ్లారు. దేశంలో సుపరిపాలన కొరకు సోనియాగాంధీ నేతృా ఎత్వంలోని యూపీఏ ప్రభుత్వం సమాచార హక్కు చట్టం తో పాటూ, లోక్ పాల్ చట్టం,పోక్సో చట్టం, గృాఎహ హింసా చట్టం,వయో వృాఎద్ధుల సంక్షేమ చట్టం, జాతీయ ఉపాధి హామీ పథకం , విద్యా హక్కు చట్టం లాంటి చట్టాలను ప్రజలకు అందించి, ప్రజల హక్కులను కాపాడారు. ప్రస్తుత పరిస్థితులలో పై చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయి. కావున సుపరిపాలన కొరకు, పై చట్టాలను రక్షించటానికి మేధావులు,విద్యావంతులు, , క్రియాశీలక పాత్ర పోషించి దేశంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు, ఐదు న్యాయ సూత్రాలు దేశంలో అన్ని వర్గాల ప్రజల అభివృాఎద్ధి లక్ష్యంగా రాహుల్ గాంధీ ఈ పథకాలు రూపొందించారు. ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు,కుల మతాలకతీతంగా తమ అమూల్యమైన ఓటు వేసి దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయాలన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తుని నిర్ణయిస్తాయని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలివచ్చి కాంగ్రెస్ పక్షాన నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించండి



కాప్రా,మేజర్ న్యూస్. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావులు కోరారు. మంగళవారం చర్లపల్లిలో నిర్వహించిన పారిశామిక వేత్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే పారిశ్రామిక వేత్తల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్గీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, చర్లపల్లి పారిశ్రామిక వేత్తల సమాఖ్య అధ్యక్షులు గోవింద్ రెడ్డి, చైర్మన్ రోషిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, నాయకులు సీతారాంరెడ్డి,రాఘవరెడ్డి, ప్రసాద్,సురేందర్ రెడ్డి, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

## తెలుగు కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :నగరంలోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాల (సాయంత్రం) లో వివిధ తెలుగు కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. 1965లో ప్రారంభమైన ఈ కళాశాలలో తెలుగు భాషా సాహిత్యాలలో పిడిసి( ప్రీ డిగ్రీ) కోర్సు, బిఏ లాంగ్వేజెస్ ,ఎమ్ఏ లాంగ్వేజెస్ కోర్సులు నడుస్తున్నాయి. ఈ కోర్సులు చదివిన వారు తెలుగు పండితులుగా, కళాశాలలు ,విశ్వవిద్యాలయాల అధ్యాపకులుగా, అధికారులుగా, పాత్రికేయులుగా స్థిరపడ్డారు. పదో తరగతి ఉత్తీర్ణులైన వారు రెండేళ్ల పీడీసీ కోర్సు కు అర్హులు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు బిఏ లాంగ్వేజెస్ లో డిగ్రీ ఆన్లైన్ సిస్టం (గ్రా) ద్వారా ప్రవేశం పొందవచ్చు. తెలుగు ద్వితీయ భాషగా డిగ్రీ ఉత్తీర్ణులైనవారు ఎమ్మే లాంగ్వేజెస్ కు అర్హులు. పూర్తి వివరాల కోసం ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సిల్మా నాయక్ ( 941 0 8 51 1 4/ 9 0 3 2 8 1 2 9 7 1) నెంబర్లకు ఫోన్ లో సంప్రదించవచ్చునని కళాశాల కరస్పాండెంట్, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ కు మద్దతు తెలిపిన తెలంగాణ తొలి తరం ఉద్యమకారులు

### రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు అడ్వకేట్, ప్రొ. నునుమాస స్వామి ప్రకటన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం పెన్షన్లను, ఇంటి స్థలాలను ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తెలంగాణ తొలి ఉద్యమకారులు ఓటు వేసి అండగా నిలుస్తారని తెలంగాణ పోరాట యోధుల సంఘం (టి యం డి ఎఫ్) నేతలు ప్రకటించారు. బుధవారం బషీర్బాగ్ , ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్యమకారులు ఎల పాటి రామిరెడ్డి, బాల బోయిన సోమయ్య ,కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, చందుల కృాఎష్ణమూర్తి ,సి మురళీధర్లతో కలిసి సంఘం అధ్యక్షుడు , హైకోర్టు అడ్వకేట్ ,ప్రొ. నునుమాస స్వామి మాట్లాడారు.. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తొలి ఉద్యమకారులకు అన్యాయం చేశాడని ఆరోపించారు. తమకు న్యాయం చేయకపోగా నకిలీ ఉద్యమకారులను సృాఎష్టించి పదవులు ,అవార్డులు ఇచ్చి గౌరవించాడని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం కూడా తమను ఢిల్లీ చుట్టూ తిప్పుకొని చివరకు చేతులెత్తేసిందని తెలిపారు. దీంతో తాము 2018లో హైకోర్టులో పిటిషన్ వేసి 2023లో పెన్షన్ ఆర్డర్ సాధించామన్నారు. ఉత్తరాఖండ్, ఝార్ఖండ్ ప్రభుత్వాలు అక్కడి ఉద్యమకారులకు పెన్షన్లు ఇస్తున్నప్పటికీ, తెలంగాణ లో ఉద్యమకారులకు ఇవ్వకపోవడం అన్యాయమని కోర్టు వ్యాఖ్యానించిందని చెప్పారు. ఐదు దశాబ్దాల తెలంగాణ రాష్ట్ర సాధన సుదీర్ఘ పోరాటంలో పాల్గొన్న తొలి తరం పోరాట యోధుల్లో అమరులైన వారు, వికలాంగులు, బ్రతికున్న ఉద్యమకారులకు ఇప్పటికీ అన్యాయం జరుగుతూనే ఉందని వివరించారు. తాము ఈ విషయంపై నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలనలో తమనుండి దరఖాస్తులను స్వీకరించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు పెన్షన్ తో పాటు ఇంటి స్థలాలు మంజూరు చేయబోతున్నామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా తొలితరం ఉద్యమకారులు దాదాపుగా 16000 మంది ఉన్నామని పేర్కొన్నారు. కనుక తామంతా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను తమ ఓట్లతో, ప్రచారంతో గెలిపిస్తామని ప్రకటించారు.

## పోస్టల్ బ్యాలెట్స్‌లో బిజెపిదే హవా : కొండా విశ్వేశ్వర్ రెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగుల సైతం భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారు అన్నారు బిజెపి చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. బుధవారం ఉదయం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం స్థానిక సిర్వార్ యాదయ్య ప్లే గ్రౌండ్ లో వాకర్స్ తో కలిసి భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలపాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో 95% మంది భారతీయ జనతా పార్టీకి ఓటు వేశారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా కేంద్ర ప్రభుత్వం మంచి స్కీంలను అందించిందని ఆయన గుర్తు చేశారు. ఇదే హవా మే 13న జరగనున్న పోలింగ్‌లోను స్పష్టమవుతుందని ఆయన చెప్పారు. ప్రత్యర్థి పార్టీలు నరేంద్ర మోడీ ముందు నిలవలేక పోతున్నాయని, అందుకని వ్యక్తిగత విమర్శలు తప్పుడు వీడియోలతో ప్రజలను కన్ ఫ్యూజ్ చేస్తున్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. తన ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి తనను వ్యక్తిగతంగా దూషించడం ద్వారా ఆయనకు ఓటమి భయం తెలియజేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందేల శ్రీరాములు, బిజెపి ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలోనూ ఉత్తరాది ఫలితాలు : రాజస్థాన్ సీఎం



హైదరాబాద్, మేజర్ న్యూస్ :ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం తో పాటు దక్షిణాది రాష్ట్రాల్లోనూ భారతీయ జనతా పార్టీ ప్రభంజనం కొనసాగుతుందన్నారు రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ. బుధవారం రాజేందద్రనగర్ నియోజకవర్గం లోని సెలబ్రిటి కన్వేన్షన్, గగన్ పహాడ్ లో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 'ప్రవాసి సమ్మేళన్' పేరిట నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి, మహేశ్వరం, రాజేందద్రనగర్ నియోజకవర్గాల పరిధిలో నివసించే ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు, వ్యాపారులు, ఉద్యోగులతో ఆయన మాట్లాడారు.
ఈ సందర్భంగా భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను గెల్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్ల నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాజస్థాన్లో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చిందని అభివృాఎద్ధి పథంలో దూసుకుపోతుందని తెలంగాణలోనూ అలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయని చెప్పారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం హిందూ ధర్మ పరిరక్షణ కోసం తీసుకున్న చర్యలతో ఇవాళ దేశం సుభిక్షంగా ఉందని సీఎం భజన్ లాల్ శర్మ చెప్పారు. మోడీ తీసుకున్నటువంటి విప్లవాత్మకమైన ఆర్థిక విధానాలతో దేశం అభివృాఎద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు.హైదరాబాద్ అభివృాఎద్ధిలో మీరంతా భాగస్వాములు.. కొండా హైదరాబాద్ అభివృాఎద్ధిలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉందన్నారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. 'ప్రవాసి సమ్మేళన్'లో భాగంగా ఆయన మాట్లాడుతూ తన గెలువు కోసం తరలి వచ్చిన రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉత్తరాది రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చి తెలంగాణ సంసృాఎతిలో భాగమై భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తమ పెట్టుబడులు, వ్యాపారాలతో తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడంలోనూ వారి పాత్ర ఉందన్నారు. నరేంద్ర మోడీ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇవాళ గ్రామ గ్రామానికి చేరాయని, వాటిని ప్రత్యక్షంగా అందుకుంటున్న లక్షలాది మంది ప్రజలు నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ కు చెందిన మాజీ రాజ్యసభ సభ్యుడు చీఫ్ విప్ నారాయణ్ లాల్ పంచారియా, రాజస్థాన్ లోని అహోర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఛగన్ సింగ్ రాజ్పుతోహి, చేవెళ్ల పార్లమెంట్ కు చెందిన బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ నాయకుడు దానం నాగేంద్ర ని గెలిపించాలి : మురళి గౌడ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీకృాఎష్ణ నగర్ లో జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే గుర్రం మురళి గౌడ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి ప్రచారం చేసి సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి, బిసి నాయకుడు ప్రజల నాయకుడు దానం నాగేంద్ర అని పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. ముఖ్యంగా గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల తో ప్రజలు సంతోషంగా ఉన్నారని ముఖ్యంగా మహిళలు ఉచితబస్ వల్ల చాలా సంతోషంగా ఉన్నారని మురళి గౌడ్ కి మహిళలు తెలియజేశారు. ఇతర సంక్షేమ పథకాలు కూడా తమకు అందుతున్నాయని అన్నారు. కనుక సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేంద్ర ని జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి అధిక మెజారిటీ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎండి హాంధం మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే హామీ అందరి ప్రభుత్వం అలాగే మైనారిటీలకి అధిక ప్రాధాన్యత ఇచ్చే పార్టీ అని అన్నారు. అలాగే ఇంకా రెండు, మూడు రోజుల్లో టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్లో కలవబోతున్నారని ఈ పాదయాత్ర సందర్భంగా జి. మురళి గౌడ్ మీడియాకు తెలియజేశారు. కార్యక్రమంలో యూసఫ్ గూడా , జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నాయకుల, ఎండి హాంధం, చంద్ర మౌళి, వినోద్ కుమార్, కె.రమేష్, చీటీ బాబు, శ్రీనివాస్ గౌడ్, ఇంతియాజ్ అలీ, కనకదుర్గ ఇంకా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లను అవమానించిన ఈటల క్షమాపణ చెప్పాలి

● మల్కాజిగిరి పార్లమెంట్ ఓటర్లు విజ్ఞులు, మేధావులు ● డబ్బులు, మద్యానికి లొంగుతారని బిజెపి అభ్యర్థి ఈటల మాట్లాడడం దురదృష్టకరం ● కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయం తథ్యం ● మల్కాజ్ గిరిలో ఈటల ఓటమి ఖాయం
● కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లను అవమానపరిచిన బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లకు క్షమాపణ చెప్పాలని కూకట్ పల్లి మున్సిపాలిటీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. మల్కాజ్ గిరి ఓటర్లు డబ్బులు, మద్యం తీసుకుని ఓట్లు వేస్తారని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లు విజ్ఞులు మేధావులని, వారికి వెంటనే ఈటెల రాజేందర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సేవలందించారు. అసలు నిజంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి పక్కా లోకల్ అన్నారు. రాజేందర్.. 2001 నుంచి 2021 వరకు ఇరవైఏళ్లు కేసీఆర్ తో కలిసి తెలంగాణను విధ్వంసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీకు పంపకాల్లో పంచాయితీతో విడిపోయారు తప్ప ప్రజల కోసం కాదు.. 2021లో వరదలు వచ్చి ఈ ప్రాంతం ముంపుకు గురైతే ఆనాడు ఈటెల పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పదేళ్లు మంత్రిగా ఉండి ఏనాడైనా మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి కు వచ్చావా..? నువ్ ఏం చేశావని.. ఏం తెచ్చావని మల్కాజిగిరి ప్రజలను ఓటు అడుగుతాన్నావన్నారు. మల్కాజిగిరి ప్రజలను ఓటు అడిగే హక్కు నీకు లేదు.. రాజేందర్, కేసీఆర్ వేర్వేరు కాదు.. నాణానికి బొమ్మా బొరుసు లాంటి వారు.. కేసీఆర్ కాళేశ్వరం పేరుతో దోచుకుంటుంటే ఆర్థిక మంత్రిగా నిధులు విడుదల చేసింది నువ్వు కాదా అని ప్రశ్నించారు.. కరోనా సమయంలో మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు కోట్లాది రూపాయలు వెనకేసుకుంటుంటే.. వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఉన్నది ఈటల రాజేందర్ కాదా అని ప్రశ్నించారు.నువ్వే కదా దొంగలకు సద్దులు మోసింది అని ఆరోపించారు.. అప్పుడే మర్చిపోయావా? హైదరాబాద్ చుట్టు భూములను దోచుకుంటుంటే.. చూస్తూ ఊరుకుంది నువ్వు కాదా? కేసీఆర్ అవినీతిపై ఈటెల ఏనాడైనా అమిత్ షా, మోదీకి పిర్యాదు చేశారా అని ప్రశ్నించారు. ఈటెల, కేసీఆర్ ది పగలు కుస్తీ.. చీకట్లో దోస్తీ..ఈటలకు పదవి, పరపతి తప్ప..తెలంగాణ ప్రజల సంక్షేమం పట్టదు..రిజర్వేషన్లు రద్దు చేసే బీజేపీ వైపు ఉంటారో... ఎస్సీ,ఎస్టీ,బీసీల వైపు ఉంటారో రాజేందర్ తేల్చుకోవాలన్నారు. అంగీ మార్చినా, రంగు మార్చినా.. ఎన్ని వేషాలు వేసినా రాజేందర్ ను ప్రజలు నమ్మరు అని అన్నారు..మోదీ తెలంగాణకు ఇచ్చిందేం లేదు.. గాడిద గుడ్డు తప్ప..మల్కాజిగిరి పార్లమెంట్ లో సునీతక్కను లక్ష ఓట్ల మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని శేరి సతీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# నిర్మాణ సంస్థ నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకుంటాం : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుందిగల్ మేజర్ న్యూస్ : నిర్మాణ సంస్థ నిర్లక్ష్యంతో, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మాణం చేపట్టడం వల్లనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని అభం శుభం తెలియని వలస కూలీలు బలి అయ్యారని, ఇలాంటి నిర్మాణ సంస్థపై కఠిన చర్యలు తీసుకుంటామని నర్సారెడ్డి భూపతిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కురిసిన భారీ వర్షానికి బాచుపల్లి రేణుక ఎల్లమ్మ కాలనీ లో నిర్మాణంలో ఉన్న భవనం ప్రహరీ గోడ కూలి పక్కనే ఉన్న కార్మికులు నివసిస్తున్న రేకుల షెడ్స్ పై పడి 7 మంది మృూతి చెందిన విషయం తెలుసుకుని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ బంఢ్రు శోభారాణి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, ట్పిసి ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు దిగ్భ్రాంత్రి చెంది తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సంఘటన స్థలానికి చేరుకుని అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ బిల్డర్ నిర్లక్షం, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మాణం చేపట్టడం వల్లనే ప్రమాదం జరిగిందని తెలిపారు. మృూతులకు, క్షతగాత్రులకు పరిహారం వచ్చేలా కృూషి చేసి, బిల్డర్ పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

# పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పార్లమెంటు ఎన్నికల్లో కా ంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలిస్తేనే అభివృఎద్ధి సాధ్యం అవుతుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశై లం గౌడ్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సన్నాహక సమావేశం గాజులరామారంలోని సిటీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, ఎఐసిసి అబ్జర్వర్, తమిళనాడు ఎంపీ సిన్నమలై జ్యోతి మణి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతిరెడ్డి, టిపిసిసి కోఆర్డినేటర్ శోభారాణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి గెలువు కోసం బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచిం చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి లక్ష మెజారిటీ ఇచ్చి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో కాంగ్రెస్ నాయకులు, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి లు జోత్స్నా శివారెడ్డి, సొంతి రెడ్డి పున్నారెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మా రెడ్డి, సీనియర్ నేతలు బొడ్డు వెంకటేశ్వర్ రావ్, దమ్మని శ్రవణ్ కుమార్, గుంజ శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, జహంగీర్ భాయ్, బొబ్బ రంగా రావ్, దుర్గా రావ్, చాంద్ పాషా, సంజీవ రెడ్డి, రషీద్ బేగ్, డివిజన్ అధ్యక్షులు, ఇంచార్జులు, జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిదులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోషామహల్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ బుధవారం గోషామహల్ నియోజకవర్గంలోని గన్‌ఫౌండ్రి, బొగ్గులకుంట,ర్సరీ బాగ్, జగన్నాథ్ బాడా, వేస్లీ బాగ్, కందస్వామిలైన్ గుజరాతి గల్లీ, గడి ఖానా, హనుమాన్ టెక్డీ,జగన్నాథ్ బాడాలలో విస్తృతంగా పార్టీ నేతలతో,కార్యకర్తలతోక ల్సి ఎన్నికల ప్రచారం నిర్వహించి,జనం కోసం నేను అనే నినాదంతో ప్రజల్లోకివెళ్ళి వారిని తమ పార్టీ అండగా ఉంటుందని గడ్డం శ్రీనివాస్ యాదవ్ తగిన హామీ ఇచ్చారు. బి.ఆర్.ఎస్. పార్టీకి ఓటువేసి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గోవులకు గడ్డిని తిలపించిన భజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః అమావాస్యను పురస్కరించుకుని బుధవారం గోశాలల్లో బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో గోవులకు గో గ్రాసంను తినిపించి,ప్రత్యేకంగా గోవులను పూజించారు. ఈ సందర్భంగా ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ గోమాతలో 33 కోట్ల దేవతలు కొలువై ఉన్నారని,గో సేవకు మించినది ఏదిలేదని ఆయన చెప్పారు. గో సంరక్షణకు అందరు నడుంబిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేనా నేతలు వినయ్ తివారి,ఏర్రం శ్రీనివాస్,సునీల్ అగర్వాల్, నరేష్, రాజరామ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మే,13వ తేదిన జరిగే ఎన్నికల్లో ఓటర్లు అందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి-లాలాజీకే బల్‌రాం.....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఎంతో విలువ ఉందని, అట్టి ఓటు హక్కును ఓటర్లు తప్పని సరిగ్గా పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని,మే,13వ తేదిన రాష్ట్రంలో జరిగే లోక్‌సభ ఏన్నికల్లో ఓటర్లందరు తమ ఓటు హక్కును పూర్తిగా సద్వినియోగం చేసుకుని ఓటు విలువకు పెద్దపీటం వేయాలని భారతీయ జన సంఘ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు లాలాజీకే బల్‌రాం ఓటర్లను కోరారు. బుధవారం గోషామహల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లాలాజీకే బల్‌రాం మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు పెద్ద స్థానం కల్పించబడిందని, ఓటుతోనే తమకు కావల్సిన వాటిని పొందవచ్చన్నారు. ఓటర్లు తమకు నచ్చిన పార్టీని, మంచి అభ్యర్థులకు ఓటువేసి,ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. అవినీతి, లంచగొండితనంకు అడ్డుకట్ట వేయాలంటే తమ చేతిలో ఓటు అనే వజ్రాయుధంను పూర్తిగా ఏన్నికల్లో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# చార్మినార్ నియోజకవర్గంలో ఓటర్లకు స్లిప్పులు అందజేసి ఓటు హక్కును వినియోగించుకోవాలి-కె. వెంకటేష్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పని సరిగ్గా వినియోగించు కోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,చార్మినార్ నియోజకవర్గం పార్టీ మాజీ ఇన్‌ఛార్జ్ కె. వేంకటేష్ అన్నారు. బుధవారం చార్మినార్ నియోజకవర్గంలో బూత్ లెవల్ ఆఫీసర్లతోకల్సి ఇంటింటికి వెళ్ళి ఓటరు స్లిప్పులను పంపిణి చేశారు. లాల్ దర్వాజాలో నివసిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేత కె. వేంకటేష్ ఇంటికి బి.ఎల్.ఓ. వినోద్‌కుమార్ వచ్చి ఓటర్ స్లిప్పులను అందజేశారు. అనంతరం వేంకటేష్ మాట్లాడుతూ బూత్ లెవల్ ఆఫీసర్లు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికివెళ్ళి ఓటర్ స్లిప్పునలు తప్పని సరిగ్గా అందజేయాలన్నారు. 18ఏళ్లు నిండిన యువతి,యువకులందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో వారి కుటుంబ సభ్యులకు,ఇతరులకు ఓటు వేసి ఓటు హక్కు విలువను కాపాడాలన్నారు.

# అసదుద్దీన్ ఓవైసికి మద్దతుగా లంగర్‌హౌజ్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్ న్యూస్ః హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి మద్ధతుగా కార్వాన్ ఏమ్మెల్యే బుధవారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్‌తోకల్సి నియోజకవర్గం లంగర్‌హౌజ్ డివిజన్‌లోని దవాసాజ్ సలీమ్ బ్యాంగిల్స షాప్, లంగర్‌హౌజ్, కాళిదాస్‌పురా, హరిదాస్ పురా, రాందాస్ పురా తదితర బస్తీల్లో బస్తీల్లో పాదయాత్రచేసి ఏన్నికల ప్రచారం నిర్వహించి, ఓటర్లనుకల్సి పతంగ్ గుర్తుకే ఓటువేసి ఎం.పి.గా మరోసారు అసదుద్దీన్ ఓవైసీని గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

# ఎన్డీఏ కూటమికి ఈ ఎన్నికల్లో కర్రు కాల్చి వాతపెట్టాలి

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గత పదేళ్లుగా ఓబీసీ అయిన ప్రధానీ మోడీ, బీసీల వ్యతిరేకిగా మారి బీసీ రిజర్వేషన్లు, ఉద్యోగాలు, మంత్రిత్వ శాఖల్లో అన్యాయం చేస్తున్నాడు అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. మొదట కుల గణన చేస్తామని మాట ఇచ్చి ,తర్వాత చెయ్యకుండా బీసీలను బిజెపి మోసం చేసిన ఎన్డీఏ కూటమికి ఈ ఎన్నికల్లో కర్ర కాల్చి వాత పెట్టాలని పిలువునిచ్చారు. బుధవారం లక్డి కపూల్ లోని సెంట్రల్ కోర్ట్ హోటల్లో జరిగిన పత్రికా సమావేశంలో పూర్వ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చీఫ్ జస్టిస్, బీసీ కమిషన్ ఎక్స్ చైర్మన్, అఖిల భారత బీసీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జస్టిస్ ఈశ్వరయ్య, బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవులతో కలిసి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమిని ఓడించాలని బీసీ ప్రజలకు రాసిన బహిరంగ లేక కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.... రానున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బీసీలు బిజెపిని గద్దె దించాలని పిలువునిచ్చారు. ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి నేతృాఎత్వంలో ఎన్డీఏ పక్షాలు ,కాంగ్రెస్ నేతృాఎత్వంలో ఇండియా కూటమి పక్షాలు పోటీలో ఉన్నాయని అన్నారు. కనుక దేశంలోని 70 కోట్ల మంది బీసీలు ఏ కూటమి అధికారంలోకి వస్తే తమ ఆకాంక్షలు నెరవేరుతాయో తెలుసుకుని ఆ కూటమికి తాను మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. ఇటీవల ఢిల్లీలో జస్టిస్ ఈశ్వరయ్య బీసీ సంఘం నేతలు రాహుల్ గాంధీతో నిర్వహించిన భేటీలో బీసీలు సమస్యలు పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. తమ ప్రతిపాదనలనే రాహుల్ గాంధీ అనేక బహిరంగ సభలలో వెల్లడిస్తున్నట్లు చెప్పారు. బీసీలకు కులగలను ప్రత్యేక మంత్రిత్వ శాఖ దళిత అంశాలపై మాట్లాడడమే కాకుండా తమ కాంగ్రెస్ మేనిఫెస్టోలో సైతం చేర్చాడని వివరించారు. దీనికి తాము ధన్యవాదాలు చెబుతున్నాను అని అన్నారు. దేశంలో తమ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సంతకం బీసీ కులగలను రిజర్వేషన్ల పెంపుపై చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించినట్లు వెల్లడించారు. ఎన్డీఏ హయాంలో బీసీలకు ఒరిగింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల పెంపుదలకు బిజెపి సిద్ధంగా లేదని, అందుకు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లను పెంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. కనుక రానున్న పార్లమెంటు మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో బిజెపి ఓబీసీలకు పూర్తి వ్యతిరేకంగా ఉన్నట్లు తెలిపారు. వివిధ రాష్ట్రాలలో బీసీల రిజర్వేషన్లను రాజకీయాల కోసం తమ ఇష్టం వచ్చినవారికి పప్పుబెల్లాలా పంచుతున్నారని అన్నారు. వీరి పాలనలో ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ రాజకీయ ప్రత్యర్థులపై వేధింపులు మణిపూర్ ఘటన ప్రజ్వల్ రేవన్నను కాపాడటం బిల్ కిస్ భాను ఘటనలో దోషులకు బెయిల్ వచ్చేలా చేయడం రోహిత్ వేముల కేసులో నేరస్తులకు అనుకూలంగా తీర్పులు లాంటివి ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయనీ అన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల పేరిట అవినీతి, అవినీతిపరులను పార్టీలో చేర్చుకొని అండగా నిలవడం లాంటి దుశ్చర్యలు ఎన్నో బిజెపి పాలనలో జరుగుతున్నాయని చెప్పారు. కనుక ఎన్నికల్లో బిజెపి దాని మిత్ర పక్షాలను ఓడించాలని ఆయన పిలువునిచ్చారు. ఈ సమావేశంలో అఖిల భారత బీసీ ఫెడరేషన్ తెలంగాణ శాఖ అధ్యక్షులు భాస్కర్, విద్యార్థి విభాగం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు శ్యాం కుర్మ, ఎంబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడేసాబ్, యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు నరేష్ ప్రజాపతి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌడుగు మహేష్ యాదవ్, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు నర్సింగ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# డి.ఆర్.సి బృందాలు బాధ్యతతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో పని చేసే సంబంధిత డి.ఆర్.సి బృాఎందాలు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జూబ్లీహిల్స్ లోని కొమరం భీమ్ ఆదివాసి భవన్ లో డి.ఆర్.సి బృాఎందాల అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, పరిశీలించాల్సిన విషయాల పై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి నిర్వర్తించాల్సిన విధులు, భాధ్యత లను డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లలో చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... గత ఎన్నికల అనుభవాలను దృాఎష్టిలో పెట్టుకొని డి.ఆర్.సి కేంద్రాలలో ఎలాంటి సమస్యలు లేకుండా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సాఫీగా జరిగేలా చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ టీం అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు అందించాల్సిన పోలింగ్ మెటీరియల్ బ్యాగ్ ను చెక్ లిస్ట్ తో సహా ముందుగా సిద్ధం చేసుకోవాలన్నారు.డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల సిబ్బందికి కౌంటర్లు ఏ విధంగా ఉండాలన్న దానిపై పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. ఆయా అధికారులు ఇచ్చిన సూచనలు విధిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈవీఎంలు, పోల్ మెటీరియల్ ను డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి బస్సులోకి, అదేవిధంగా పోలింగ్ పూర్తయిన పిమ్మట వచ్చిన బస్సు నుండి రిసెప్షన్ కేంద్రం లోకి తీసుకురావడానికి అవసరమైనంత మంది కూలీలను ఏర్పాటు చేయాలని ఏఆర్ఓలకు సూచించారు. రిసెప్షన్ కౌంటర్ ఇన్చార్జి మెటీరియల్, డాక్యుమెంట్స్ కు సంబంధించిన అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి నాణ్యమైన రుచికరమైన ఫుడ్ అందించాలని సూచించారు.హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో సెక్టర్ వారీగా ఈవీఎం, పోల్ మెటీరియల్ పంపిణీ చేయాలని, రిసెప్షన్ సెంటర్లలో కౌంటర్ వారీగా పి యస్



వారీగా తీసుకోవాలని తెలిపారు.డి అర్ సి సెంటర్ లో కనీస మౌలిక వసతులు అన్ని ఉండేలా చూడాలని, చల్లటి తాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈవీఎం, స్ట్రాంగ్ రూమ్, తదితర ప్రతి ముఖ్యమైన అంశానికి సంబంధించి పొలిటికల్ పార్టీల సమక్షంలో వీడియోగ్రఫీ చేయాలని సూచించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల లో చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంబంధిత అధికారుల విధులు, బాధ్యతలు గురించి వివరించారు. పోలింగ్ టీం ఎలాంటి ఇబ్బందులు పడకూడదు అని, పోల్ మెటీరియల్ ను ప్రిసైడింగ్ అధికారికి మాత్రమే ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. పోలింగ్ బూత్ లకు పంపడానికి అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బంది ఈవీఎం, పోలింగ్ మెటీరియల్ వాహనాలు ఎస్కార్ట్ తో బయలుదేరాలని స్పష్టం చేశారు. పోలింగ్ బృాఎందాలకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బందికి భోజనం సరఫరా చేయడానికి ప్రత్యేక బృాఎందాన్ని ఏర్పాటు చేసుకోవాలని, సెగ్మెంట్ వారీగా ఆయా ఏఆర్ఓ లు ఫుడ్ యాక్షన్ ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ముందస్తు అన్ని విధాలా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, సిఈఓ మధుకర్ నాయక్, జిల్లా ఎన్నికల శిక్షణ తరగతుల నోడల్ అధికారి, అడిషనల్ కమిషనర్ (యుబిడి) సునంద, జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, హైదరాబాద్ డిఆర్ఓ వెంకటాచారి పాల్గొన్నారు.శిక్షణ తరగతుల్లో ఏ.ఆర్.ఓ లు, సెక్టార్ అధికారులు, ఇంజనీర్లు, ఏ.ఎల్.ఎం.టి లు, తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్.. వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు అనంతరం కుషాయిగూడ కు చెందిన పేద వృా ఎద్ధురాలు మాలే వరమ్మ కి ఈనెల పించిని 1000 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త కోశాధికారి రామిని తిరుమలేశ్ గుప్త కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కృాఎష్ణ గుప్తా ఉపాధ్యక్షులుచెన్న చక్రపాణి గుప్త నంగునూరి అశోక్ గుప్త కార్యదర్శులు బాచిల్లి నవీన్ గుప్త చందా సంతోష్ గుప్త బల్లి శ్రీధర్ గుప్త కార్యవర్గ సభ్యులు మిర్యాల అరుణ్ గుప్త ఉప్పల ఆంజనేయులు గుప్త సభ్యులు భగవాన్ గుప్త గుప్త నీలా కిషోర్ కొకలా కృాఎష్ణమూర్తి గుప్త ఉప్పల శ్రీనివాస్ గుప్త బుస్సా శ్రీనివాస్ గుప్త కూరపాటి విజయ్ పవన్ పెద్ది నవీన్ గుప్త కుమార్ గుప్త రవ్వ ఈశ్వర్ గుప్త తాలపల్లి అశోక్ గుప్త బెలిదే నాగరాజు గుప్త మిర్యాల లక్ష్మి నారాయణ గుప్త తదితరులు పాల్గొన్నారు

# చర్లపల్లిలో బిజేపిలోకి చేరికలు



కాప్రా, మేజర్ న్యూస్..బిఆర్ఎస్ నాయకులు,వెంకట్ రెడ్డి నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి మురళీ గౌడ్ మంగళవారం బిజేపి పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా బిజేపి నాయకులు కోమ్ము నర్సింగ్ రావు మురళీగౌడ్ కు కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజేపి సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్, నాయకులు కశువుజ్జుల విద్యాసాగర్,అప్పినాయు, వడ్ల బాలకృా ఎష్ణ,ప్రసాద్ నాయుడు,రాజువంశీ, రాజ్,స్వామి,సుధాకర్,అనిల్,తదితరులు పాల్గోన్నారు.

# 'హౌస్ ఆఫ్ హీరే' వెబ్సైట్ ప్రారంభం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ :సుష్మాతోడేటి 'హౌస్ ఆఫ్ హీరే' ద్వారా వజ్రాల ను అందించేందుకు వెబ్సైట్ను ప్రారంభించారు.కొత్తగూడలో ఈ హౌజ్ ద్వారా నాణ్యమైన వజ్రాలను అందించేందుకు అధికారిక వెబ్సైట్ను ప్రారంభించారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ హౌజ్ ఆఫ్ హీరే డాట్ కామ్-వెబ్సైట్ను ఆవిష్కరించారు పోలీసు ఉన్నతాధికారి వెంకట్రెడ్డి, హర్షవర్ధన్రెడ్డి చేతలు మీదుగా ఈ వెబ్సైట్ ను ప్రారంభించారు. రచయిత్రి తాటికొండ కళావతి పాల్గొన్నారు.ప్రత్యేక ల్యాబ్లో రూపొందిన నాణ్యమైన ప్రకాశవంతమైన వజ్రాలను అందించడమే తమ ప్రత్యేకత అని సుష్మాతోడేటి పేర్కొన్నారు.

# 'వెంకట్రావు' పాటల సందడి



ముషీరాబాద్,మేజర్ న్యూస్ : కే.వెంకట్రావు మంచి ప్రతిభ గల సినీగీతాల గాయకుడు. 'నటరాజ గాన కళావేదిక'( హైదరాబాద్ )వ్యవస్థాపకులు.గత మార్చి26న యూఎస్ఏ వెళ్ళారు. యూఎస్ఏలో తెలుగు లోగిళ్ళవేదికలపై విస్తృతంగా పాట కచేరిలు నిర్వహించారు. సెప్టెంబర్ 12న నగరానికి రానున్నారు. త్యాగరాయగానసభలో ఇప్పటివరకు 65పైగా సినీసంగీత కార్యక్రమాలను నిర్వహించి భేష్ అన్పించుకున్నారు. మరోసారి నగరంలో తన పాటలతో సందడి చేయనున్నట్లు కే.వెంకట్రావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇంటింటి ప్రచారం



గాంధీనగర్లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించింది. సికింద్రాబాద్ పార్లమెంటర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్,' జైయువసేన' ,బీఆర్ఎస్ యువనేత ముఠాజయసింహ,మీడియాఇన్ఛార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, గాంధీనగర్ బీఆర్ఎస్నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పద్మారావు గౌడ్ను గెలిపించాలని కోరుతూ కరపత్రాలు అందించారు.బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే ముఠాగోపాల్ పేర్కొన్నారు. **-ముషీరాబాద్,మేజర్న్యూస్**

# ప్రహరీ గోడ కూలి ఏడుగురు మృతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి రేణుక ఎల్లమ్మ కాలనీ లోనీ నిర్మాణంలో ఉన్న భవన సమీపంలోని రిటర్నింగ్ వాల్ (గోడ) కూలి 7మంది కూలీలు మృ్యాతి చెందారు. మరి కొందరు క్షతగాత్రులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డిలు వెంటనే స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి, కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాలు మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డిలు హుటాహుటిన బయలుదేరి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు సహాయ సహకారాలు అందిస్తూ వారికి అండగా నిలిచారు. కొద్దిసేపటికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. బాధితుల కుటుంబాలకు నష్టపరిహారం అందించే ప్రయత్నం చేస్తామన్నారు. క్షతగాత్రులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫణి, పంగా శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొని వారి వంతు సహకారం అందించారు.

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎంపీ అభ్యర్థి కట్నం సునీత మహేందర్ రెడ్డి ..** బాచుపల్లి రేణుక ఎల్లమ్మ కాలనీ లో నిర్మాణంలో ఉన్న భవనం రిటర్నింగ్ వాల్ కూలి పక్కనే ఉన్న కార్మికులు నివసిస్తున్న రేకుల షెడ్స్ పై పడి 7 మంది మృ్యాతి చెందిన విషయం తెలుసుకుని ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి దిగ్భ్రాంతి చెంది, తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బుధవారం మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ శోభారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిలతో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మరణించిన వారి కుటుంబ సభ్యులను, గాయపడిన క్షతగాత్రులను పరామర్శించి ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని, అన్ని విధాలుగా తమ సహాయసహకారాలు అందజేస్తామని తెలియజేశారు. అదే విధంగా ఇలాంటి దురదృ్యాష్టకరమైన సంఘటన జరగడం చాలా బాధాకరమని, ఇందుకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రాబోయే వర్షాకాలం దృ్యాష్ట్యా ఇలాంటి దుర్ఘటనలు పునరావృ్యాతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, ఎన్ఎంసీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిరా, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్, శ్రీనివాసరావు, యువ నాయకులు కోలన్ బాల్రెడ్డి, సీనియర్ నాయకులు, యువ నాయకులు,మహిళా నాయకులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తా : కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృ్యాద్ధి సాధ్యమని, రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జగదీశ్వర్ గౌడ్ తో కలిసి బుధవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని కాకతీయ హిల్స్, కావూరి హిల్స్, అయ్యప్ప సొసైటీ కాలనీ అసోసియేషన్ సభ్యులతో అల్పాహారం కార్యక్రమంలో పాల్గొన్నారు చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ప్రభుత్వం తరపున అన్ని విధాలా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృ్యాషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృ్యాద్ధి చేస్తామని తెలిపారు. ఎంపీగా గెలిస్తే మరింత అభివృ్యాద్ధి చేసుకొనే అవకాశం ఉందని, అందుకు కార్యకర్తలు సిఫాయిల్లా పనిచేయాలని కోరారు.మీరు అవకాశం కల్పిస్తే పార్లమెంట్ లో మీ గొంతుకై ఉంటానని, జీవితాంతం ప్రజా సేవకే అంకితం చేస్తానని, పార్లమెంట్ కు వెళ్లే అవకాశం ఇవ్వండి అని అన్నారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ ఇవ్వాలని కోరారు. మీ సహకారం ఉంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ గెలువుకు పక్క అని రంజిత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ మరో పాకిస్తాన్ కాకూడదు



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: హైదరాబాద్ మరో పాకిస్తాన్ కాకూడదు అంటే మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అయిన మాధవి లత కు ఓటు వెయ్యాల్సిందిగా బిజెపి ఎంపీ నవనీత్ కౌర్ కోరారు.బుధవారం చంపాపేట్ లోని లక్ష్మీ గార్డెన్లో బీజేవైఎం హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీ నవనీత్ కౌర్ హాజరయ్యారు.ఎంఐఎం అభ్యర్థి మద్దతుగా కాంగ్రెస్ డమ్మీ ని నిలబెట్టిందని అన్నారు.ఈ సారి మాధవి లత గెలువు తధ్యమని చెప్పారు.పార్లమెంట్ లో హైదరాబాద్ వికాసానికి గళమెత్తుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షుడు మహేందర్. బిజెపి జిల్లా అధ్యక్షుడు సురేందర్ రెడ్డి.కార్పొరేటర్లు జంగం శ్వేతా రెడ్డి.కొత్త కావు అరుణ.భాగ్య లక్ష్మీ పాల్గొన్నారు...

## మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుంది : డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్



జవహర్ నగర్, మేజర్న్యూస్ః మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుదవారం జవహర్‌నగర్‌లో మల్కాజ్‌గిరి పార్లీమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఇంటింటికి తిరుగుతు ఓటర్లను అభ్యర్థించారు. చెయి గుర్తుకు ఓటు వేసి పట్నం సునీతమ్మను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ఓట్లు అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు, మహిళలు భారతి, మౌనికరెడ్డి, వసంత, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## నేడు సరూర్‌నగర్ స్టేడియంలో జన జాతర సభ

**ముఖ్య అతిథులుగా రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి**

**పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలి**

**రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గంలోని సరూర్‌నగర్ స్టేడియంలో గురువారం సాయంత్రం జన జాతర సభ జరుగుతుందని ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలు హాజరవుతున్నారని రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో లింగోజిగూడ కార్పోరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డితో కలిసి మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జరుగుతున్న ఈ జన జాతర సభకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు కాలనీల వాసులు పెద్ద ఎత్తున హాజరయ్యే విధంగా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో గుర్రం శ్యామ్‌చరణ్‌రెడ్డి, పన్యాల జైపాల్‌రెడ్డి, జహంగీర్‌బాబు, భాను తదితరులు పాల్గొన్నారు.

## కమలం పువ్వు గుర్తుకు ఓటు వేద్దాం ఈటల రాజేందర్‌ని గెలిపిద్దాం: వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ లో మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో అన్ని చోట్ల ఈటల రాజేందర్ కి ప్రజల నుండి మద్దతు లభిస్తుందని అన్నారు. ప్రజల స్పందన చూసి ఓర్వలేకనే ఈటల రాజేందర్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీగా ఈటల రాజేందర్ గెలువు ఖాయమని అన్నారు. బ్యాలెట్ పేపర్ లో క్రమసంఖ్య 02 కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం టీం 8 ట్రస్ట్ -8 ఫతేనగర్ ఆధ్వర్యంలో ఫిరోజ్ గూడ శివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలతో అప్రమత్తంగా ఉండాలి

- దేశం కోసం ధర్మం కోసం పనిచేసేది బిజెపి
- చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలి
- కాంగ్రెస్ టిఆర్ఎస్ లు డబ్బులు పంపిణీ, మద్యం పంపిణీ చేస్తారు
- ఈ నాలుగు రోజులు అప్రమత్తంగా ఉండి పోలింగ్ రోజున బిజెపికి ఓటు వేయించాలి
- భాజపా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ఈనెల 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలతో అప్రమత్తంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్లో జరిగిన కార్నర్ మీటింగ్లో ఆమె బిజెపి నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కోల్పోయిన బిఆర్ఎస్ లు ప్రజలను మోసం చేయడానికి అమలు కాని హామీలతో ప్రజల వద్దకు వస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచేందుకు ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తూ అమలు కాని తాళాలు ఇస్తూ మద్యం సైతం సరఫరా చేయడానికి వెనకాడబోరని ఈ సందర్భంగా తెలిపారు. దేశం కోసం ధర్మం కోసం పనిచేసే సుశిక్షితులైన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు వారి అక్రమాల ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ ఎన్నికల రోజు అక్రమాలు చేయడానికి కూడా వెనకాడబరని బిజెపి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృాఎద్ధికి లక్షలాది కోట్ల రూపాయల నిధులు ఇచ్చిందన్నారు. బేటి బచావో... భేటీ పడావో... త్రిబుల్ తలాక్ చట్టం తీసుకువచ్చి ముస్లిం మహిళల జీవితాల్లో వెలుగు నింపింది అన్నారు. కరోనా కష్టకాలంలో అందరికీ ఉచితంగా వ్యాక్సిన్ అందజేసిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. నిరుపేదలకు రేషన్ అందిస్తూ వారి ఆకలి ని తీర్చిన ఘనత భారత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు చేవెళ్ల పార్లమెంటరీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## మనోజ్ బాజ్ పాయిా ఉరఫ్ ఘన్ శ్యామ్‌తో నహీతో మెహంగా పడేగా కాంపైన్ 2వ ఎడిషన్‌ను ఆరంభించిన అమేజాన్ ఫ్రెష్

హైదరాబాద్, మేజర్ న్యూస్: అమేజాన్ ఫ్రెష్ బాలీవుడ్ నటుడు మనోజ్ బాజపాయిా ప్రియమైన కారక్టర్ ఘన్ శ్యామ్‌గా నటించిన నహీ తో మెహంగా పడేగా కాంపైన్ రెండవ ఎడిషన్ ను విడుదల చేసింది. ఈ కాంపైన్ తో, అమేజాన్ ఫ్రెష్ 11,000 రైతులు నుండి సంపాదించిన పండ్లు, కూరగాయల తాజాదనం ఆదాలు ద్వారా విలువను నిర్ధారించే 4-స్టెప్ నాణ్యతా తనిఖీ ద్వారా ఉత్తమమైన నాణ్యత ను కస్టమర్స్ కు కేటాయించడానికి అమేజాన్ ఫ్రెష్ తమ నిబద్ధతను మళ్లీ నిర్ధారిస్తోంది. కాంపైన్ ను రూపొందించినవారు మీడియా మాంక్స్ కాగా హర్షవర్ధన్ కులకర్ణి దీనికి దర్శకత్వం వహించారు. ఇటీవల టీవీ, అవుట్ డోర్, డిజిటల్ వీడియో, సోషల్ మీడియాలలో ప్రత్యక్ష ప్రసారం చేయబడింది. మొదటి ప్రకటనా ఫిల్మ్ లో, మనోజ్ బాజ్ పేయిా కారక్టర్ ఘన్ శ్యామ్, హాస్యభరితంగా నటించారు. దీనిలో భాగంగా అతను హడావిడిగా కిరాణా సరుకులు అందుకోవడానికి ప్రయత్నించి, గొప్ప డీల్స్ ఆఫర్స్ తప్పిపోతారు. అందువలన, అతను గుర్తు చేయడానికి గాను, సాటిలేని వేల్యూ ఆఫర్స్ కోసం అమేజాన్ ఫ్రెష్ తో ఆదాలుపై పునరుద్ఘాటిస్తూ అమేజాన్ ఫ్రెష్ నుండి ఆర్డరింగ్ చేయాలని గుర్తు చేస్తూ అమేజాన్ ఫ్రెష్ నుండి కిరాణా సరుకులు తీసుకురండి లేదంటే వ్యయ భరితమవుతుంది అని పోస్ట్-ఇట్ పేపర్స్ పై రాసాడు. రెండవ ప్రకటనా ఫిల్మ్ లో, ఘన్ శ్యామ్ అదే తప్పు చేసాడు, అతను అమేజాన్ ఫ్రెష్ నుండి కిరాణా సరుకులు ఆర్డర్ చేయడం మర్చిపోయాడు దుర్వాసన కలిగించే కుళ్లిపోయిన పండ్లు అందుకున్నాడు. మళ్లీ అతను విసుగుతో వైట్ బోర్డ్ వైపు తిరిగాడు మంచి నాణ్యత గల పండ్లు కూరగాయలు కోసం అమేజాన్ ఫ్రెష్ నుండి కిరాణా సరుకులు తీసుకురండి లేదంటే వ్యయభరితమవుతుందని గుర్తు చేసుకున్నాడు.

మా ఇటీవల కాంపైన్ లో, అమేజాన్ ఫ్రెష్ నుండి కిరాణా సరుకులు తీసుకురండి లేదంటే వ్యయభరితమవుతుందని మేము ఒక కీలకమైన సందేశాన్ని ప్రోత్సహిస్తున్నాం. ప్రేక్షకులు దీనిని వీక్షించిన తరువాత కూడా చాలా కాలం ప్రతిధ్వని స్తుంది. బ్యాంక్ ఆఫర్స్, క్యాష్ బ్యాక్ ప్రోత్సాహకాలు విక్రేతలు ద్వారా 4 స్టెప్ నాణ్యతా తనిఖీ తరువాత నాణ్యత గల పండ్లు కూరగాయలు లభించేలా వినియోగదారు లకు సహాయపడటానికి అమేజాన్ ఫ్రెష్ లో మేము సాటిలేని విలువ ప్రతిపాదనలకు ప్రాధాన్యత నిచ్చాం. షెడ్యూల్ చేయబడిన 2-4 గంటల డెలివరీ సౌకర్యంతో, నో డెలివరీ లేదా కన్వీయెన్స్ ఫీవిస్తృాఎతమైన ఎంపిక, అమేజాన్ ఫ్రెష్ ను వినియోగదారుల కోసం విశిష్టమైన ఆన్ లైన్ కిరాణా సరుకుల షాపింగ్ అనుభవంగా నిర్ధారిస్తాయని హర్ష్ గోయల్, డైరెక్టర్- గ్రాసరీ, అమేజాన్ ఇండియా అన్నారు. మనోజ్ బాజ్ పాయిా ఇలా అన్నారు, అమేజాన్ ఫ్రెష్ తో నాకు గత ఏడాదికి పైగా ఉన్న ప్రమేయం ఎంతో ఉల్లాసంగా ఉంది, ఘన్ శ్యామ్ వంటి ఆకర్షణీయమైన కారక్టర్ ను దృాఎఢతరం చేసింది. నేను తరచుగా ఇంటి వద్ద వంటకాలు వండటానికి ప్రయత్నిస్తుంటాను, మీరు కోరుకున్న సమయానికి మీ ఇంటి వద్ద డెలివరీ పొందే సౌకర్యంతో మంచి విలువ గల నాణ్యమైన ఉత్పత్తులను పొందడం కస్టమర్ కు ఎంతో అనుకూలమైనది. ఇదే అమేజాన్ ఫ్రెష్ ను కిరాణా సరుకుల షాపింగ్ కోసం ఆన్ లైన్ గమ్యస్థానానికి వెళ్లేలా చేసింది.

## సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ జమ్మూ కాశ్మీర్ యూటీలో ఉచిత సర్టిఫైడ్ సోనా మసూరి వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ జమ్మూ కాశ్మీర్ యూనియన్ టెరిటరీలోని రైతులకు అధిక నాణ్యత మరియు దిగుబడి సామర్థ్యానికి ప్రసిద్ధి చెందిన ధృాఎవీకరించబడిన సోనా మసూరి వరి విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయడం ద్వారా వారికి మద్దతునిచ్చే లక్ష్యంతో ఒక మార్గదర్శక కార్యక్రమాన్ని ప్రకటించింది. ఎగుమతి ఆధారిత వరి రకాల విత్తనాలను అందించడం ద్వారా రైతాంగానికి సాధికారత కల్పించడం సర్వేశ్వర్ లక్ష్యం అని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమం కింద సర్వేశ్వర్ కొనుగోలు సులభతర కేంద్రంలో సోనా మసూరి వరి ధృాఎవీకృాఎత విత్తనాన్ని ఉచితంగా పంపిణీ చేస్తారు. ఈ చొరవ స్థానిక వ్యవసాయ కమ్యూనిటీలను బలోపేతం చేయడానికి మరియు ప్రాంతంలో వ్యవసాయ అభివృాఎద్ధిని ప్రోత్సహించడానికి సర్వేశ్వర్ ఫుడ్స్ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లో రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను దృాఎష్టిలో ఉంచుకుని, సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ ఛైర్మన్ రోహిత్ గుప్తా, కారుణ్య చొరవను ప్రకటించారు. వ్యవసాయ నిపుణుల బృాఎందం ఆధ్వర్యంలో సర్వేశ్వర్ ఆధ్వర్యంలో ఉచితంగా వరి విత్తనాలు పంపిణీ చేసేందుకు తీర్మానం చేశారు. ఈ పంపిణీ జమ్మూలోని బాస్మతీయేతర ప్రాంతాలను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుంటుంది. ఈ కార్యక్రమం యొక్క ప్రాథమిక లక్ష్యం రాష్ట్రంలో రైతులకు వారి సంక్షేమం మరియు ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ వారికి తోడ్పాటు అందించడం. సోనా మసూరి రైస్ అనేది దక్షిణ భారతదేశంలో ప్రధానంగా పండించే మధ్యస్థ ధాన్యం రకం. సోనా మసూరి రైస్ యొక్క ప్రత్యేక లక్షణాలలో ఒకటి, రుచులు మరియు సుగంధాలను సులభంగా గ్రహించగల సామర్థ్యం, ఇది వివిధ రకాల భారతీయ వంటకాలను తయారు చేయడానికి అనువైన పదార్థంగా మారుతుంది. అదనంగా, ఇది ఇతర రకాల బియ్యంతో పోలిస్తే తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంది, మధుమేహం ఉన్నవారికి ఇది ఆరోగ్యకరమైన ఎంపిక. సోనా మసూరి రైస్, దాని పెరుగుతున్న జనాదరణ కారణంగా, అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా తన స్థానాన్ని పొందుతోంది, ఎక్కువగా భారతీయ ప్రవాసులు ఉన్న దేశాలకు ఎగుమతి చేయబడుతుంది.

## 'క్రోధి కవితాకదంబం' ఆవిష్కరణ..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'క్రోధి కవితాకదంబం' కవితాసంకలనాన్ని సాహితీప్రియులు నేటినిజం పత్రికాసంపాదకులు బైసాదేవదాసు ఆవిష్కరించారు. అశోక్‌నగర్ వెల్ఫేర్ కల్చరల్ అసోసియేషన్ లో పుస్తకావిష్కరణ జరిగింది. అఖిల భారతీయ భాషా సమ్మేళన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కే. సత్యమూర్తి, బి. రామ్మూర్తి, గొళ్ళమూడి పద్మావతి, టి. గౌరీశంకర్, తంగిరాల చక్రవర్తి, ఆకెళ్ళసుబ్బలక్ష్మి, కాశీ విశ్వేశ్వరరావు, కూరచిదంబరం, గజవెల్లి దశరథరామయ్య, పోరంకి కాశీవిశ్వనాథరావు, లక్ష్మీప్రసన్న, జీ. ఆంజనేయులు, పి. లలితవాణి,, బాబురావులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపిగా దానం నాగేందర్‌ను గెలిపించాలని
# గడప గడపకు ప్రచారంలో నవీన్ యాదవ్



హైదరాబాద్, మేజర్ న్యూస్ :బోరబండలోని సైట్1, రాజ్ నగర్ లలో బుధవారం సికింద్రాబాద్ ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ తరవున జూబ్లీహిల్స్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి వి నవీన్ యాదవ్ గడపగడపకు ప్రచారం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ గడ్డమీద ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ను గెలిపిస్తే రాష్ట్రం ఇంకా అభివృాఎద్ధి చెందుతుందని తెలుపుతూ హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని గడప గడపకు వెళ్లి పట్టణ ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి కుమార్, కృాఎష్ణవేణి, లకాన్, జి.రాకేష్, టిల్లు, ఇనాయత్, సుబ్బు, కోటేశ్వరి, లీల తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చెవుల మణికిరణ్



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (మే 06) : పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పసుమాముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చెవుల మణికిరణ్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, బాటసింగారం ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ కొత్తపలి జైపాల్ రెడ్డి, కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేశారు. ఎమ్మెల్యే మణికిరణ్ మెడలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల తరువాత రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అవుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని రాబోయే రోజుల్లో గ్రామస్థాయిలో ఆ పార్టీ భూస్థాపితం అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన చెవుల కిరణ్ పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేసి పార్టీ బలోపేతానికి పాటుపడాలని సూచించారు. మణికిరణ్ మాట్లాడుతూ పార్టీ తన పై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా శక్తి వంచన లేకుండా పాటుపడుతానన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులతో సమన్వయం చేసుకొని పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ చెవుల స్వప్నచిరంజీవి, కౌన్సిలర్లు సుప్రసేన్ రెడ్డి, పండుగల రాజు, నాయకులు చర్లపల్లి శంకరయ్య గౌడ్, చిట్టి రాజు గౌడ్, సరిపల్లి నర్సింహా గౌడ్, దర్శన్ గౌడ్, సోలో శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూదాన యోధుల,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్మారకాన్ని ఏర్పాటు చేయాలి

**- స్మారకాన్ని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నగరంలో రెండు ఎకరాల భూమిని కేటాయించాలి**

**- తెలంగాణ యోధుల చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలి - భూదాన యోధుల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల వారసుల విజ్ఞప్తి**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ భూదానయోధులు, సాయుధ పోరాటయోధుల చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు వారి స్మారక వనాన్ని రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో రెండు ఎకరాల్లో ఏర్పాటు చేసి, వారి చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపర్చాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ప్రస్తుతం పాలకులు, రాజకీయ పార్టీలు, నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం తెలంగాణ సాయుధ పోరాటయోధులను వారి చరిత్రను రాజకీయాల కోసం ఉపయోగించుకుంటున్నాయే తప్ప వారికి తగిన గుర్తింపును ఇవ్వడం లేదని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ భూదాన్ రామచంద్రరెడ్డి మెమోరియల్ ట్రస్ట్, ఆలిండియా సర్వసేవా సంఘ్ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ పరోపకారులు, వీరులు, వీరవనితల సంస్మరణ, వారి వారసుల సన్మానసభ బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్, దేశోద్ధారక భవన్ లో జరిగింది. ఈ సభకు ఆలిండియా సర్వసేవా సంఘ్ జాతీయ ట్రస్టీ, తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షులు తోలువునూరి కృష్ణా గౌడ్ అధ్యక్షత వహించారు. మగ్దూంమోహియుద్దీన్ కుమారుడు జాఫర్ మోహియుద్దీన్, చాకలి ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం, ఆరుట్ల కమలాదేవి మనుమడు ఆరుట్ల శ్రీకాంత్ రెడ్డి, భీం రెడ్డి నరసింహా రెడ్డి కుమారుడు ప్రభాకర్ రెడ్డి తదితరులను ఆలిండియా సర్వసేవా సంఘ్ జాతీయ అధ్యక్షులు, శ్రీభూదాన్ రామచంద్రరెడ్డి మెమోరియల్ సంస్థ ట్రస్టీ వెదిరె అరవింద్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సభలో వెదిరె అరవింద్ రెడ్డి ప్రసంగిస్తూ ... భూదాన్ రామచంద్ర రెడ్డి, రావి నారాయణ రెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల కమలా దేవి, మగ్దూంమోహియుద్దీన్, చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, సురవరం ప్రతాప్ రెడ్డి తదితర పోరాటయోధుల వారసులతో ఒక ఫోరంను ఏర్పాటు చేసి తెలంగాణ సాయుధ పోరాటయోధుల చరిత్రను భావి తరాలకు అందించేందుకు అవసరమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తామన్నారు. పోరాటయోధుల చరిత్రను పొందుపరుస్తూ సమగ్ర పుస్తకాన్ని ప్రచురించనున్నట్లు ఆయన వెల్లడించారు. తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జాఫర్ మోహియుద్దీన్ మాట్లాడుతూ.. మహనీయుల విగ్రహాలను హైదరాబాద్లో ఒకే చోట ఏర్పాటు చేయాలన్నారు. చాకలి ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం మాట్లాడుతూ.. 4400 మంది అమరులైన తెలంగాణ సాయుధ పోరాటాన్ని, దాని నేపథ్యాన్ని భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. ఆరుట్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఆరుట్ల కమలాదేవి పుట్టిన చంటి బిడ్డను సైతం కుటుంబ సభ్యులకు వదిలిపెట్టారే కానీ పోరాటాన్ని మాత్రం వదిలిపెట్టలేదన్నారు. ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు ప్రశ్నించే లక్షణాన్ని ఇచ్చిందే తెలంగాణ సాయుధ పోరాటం, ఉద్యమాలని, ఈ స్ఫూర్తిని నేటితరంలోకి తీసుకుపోవాలన్నారు. ప్రొ. గంట జలంధర్ మాట్లాడుతూ.. తెలంగాణ అమరవీరుల చరిత్రను కనుమరుగు చేసేందుకు కుట్ర జరుగుతున్నదన్నారు. తెలంగాణ పోరాటయోధుల చరిత్రతో పుస్తకాలను ప్రచురించామని, వాటిని విశ్వవిద్యాలయాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ఆలిండియా సర్వసేవా సంఘ్ కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి మాట్లాడుతూ.. పేదలకు భూమి దక్కాలనే మహోన్నత లక్షంతో తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నామని, అందులో భాగంగా భూదాన, ప్రభుత్వ భూములలో భూపోరాటం చేస్తున్నామన్నారు. ఆ దిశగా ఇప్పటికే తెలంగాణ పోరాటయోధుల పేరుతో నాలుగు కాలనీలను ఏర్పాటు చేసి వేలాది మంది పేదలకు భూములను పంచామని చెప్పారు. ఈ సభలో దత్రవు చందులాల్ పటేల్, అనిగంటి దిలీప్ నేత, తొలువునూరి నరేష్, చిట్యాల శ్వేతా పాల్గొన్నారు.

# రాష్ట్రీయ వానర సేన మద్దతు బిజెపి అభ్యర్థికి



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: సనాతన హిందూ దర్మ పరిరక్షణ కు కట్టుబడే వ్యక్తులు, పార్టీలకు మాత్రమే ఓటు వేయాలని కమలనందా స్వామిజీ.గాయత్రి పీఠం శ్రీకాంతా నంద స్వామిజీ పిలుపునిచ్చారు. రాష్ట్రీయ వానర సేన ఆధ్వర్యంలో సైదాబాస్ వినయ్ నగర్ లోని శ్రీ విజయ వినాయక ఆలయం హాల్ సమావేశం నిర్వహించారు. నేతలు దేవాలయ భూములు కబ్జా చేసి తమ లబ్ది కోసం పార్టీలు మారుతూ పదవులు వెలగ పెడుతున్నారని ఆరోపించారు. హిందు సమాజం ఐక్యంగా కావాల్సిన అవసరముందని చెప్పారు.ఓటు ప్రజాస్వామ్యంలో బ్రహ్మాస్త్రం లాంటిదని అంటూ ఓట్ చేస్తే ఏమిటి, చేయకపోతే ఏమిటని నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో దేశం విషయంలోనే కాక తమ ఇంట్లోని వారి పరిస్థితిలు తారుమారయ్యే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. అంతే గాకుండా ఇటీవల కాలంలో హింధూ సనాతన ధర్మంపై దాడులు జరిపే పార్టీలు, నాయకులు ఎక్కువైనా హిందూ ఓటర్లు పట్టించుకోకుండా వదిలేస్తే రేపు మన మనుగడకు కష్టమవుతుని చెప్పారు. హిందూ సనాతన ధర్మంపై పలు కోణాల నుంచి దాడులు జరుగుతున్నాయని పేర్కొంటూ వాటిని తిప్పికొట్టాల్సిన ఆవశ్యకత ఉందని సద్గురు తెలిపారు. భాగ్యనగరంలో ముఖ్యంగా సనాతన ధర్మాన్ని పరిరక్షించాల్సిన భాద్యతను ప్రతి హైందవ బంధూ గుర్తెరిగి పరిరక్షించకపోతే రేపు తమ తమ సురక్షతను కోల్పోయిన వారవుతారని హెచ్చరించారు. దేశం కోసం ధర్మం కోసం కృషి చేస్తున్న పార్టీలకు ఓటు వేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేద్దాం ఎల్బీనగర్ అభివృద్ధికి ముందుకు సాగుదాం : టి పిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోల భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని జడ్జెస్ కాలనీ, సాయినాద్ కాలనీ, ఇందిరానగర్, గణేష్‌నగర్ ఫేజ్ -1,2, రాఘవేంద్రనగర్ కాలనీలలో టి పిసిసి ప్రతినిధి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎల్బీనగర్ నియోజకవర్గం అంటే ఎంతో ఇష్టమని అందుకోసం రాబోయే రోజుల్లో ఎల్బీనగర్‌ను అభివృద్ధి చేసేందుకు ముందుకు సాగుతారన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డిని అత్యంత మెజారిటీతో ఏ విధంగా గెలిపించామో అదే నమ్మకం అదే విశ్వాసంతో మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పట్నం సునీత మహేందర్‌రెడ్డిని కూడా అత్యంత మెజారిటీతో గెలిపించాలని జక్కిడి కోరారు. కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తాము నిరంతరం కృసి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..మల్కాజిగిరి ఎంపీ అభ్యర్ది రాగిడి లక్ష్మారెడ్డి గెలువు ఖాయమని ఉప్పల్ బిఆర్ఎస్ యువనాయకులు గోగికర్ శివకుమార్ పేర్కొన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా డివిజన్ ఓల్డ్ కాప్రా,కాప్రా బంజారా కాలనీలో ఇంటింటీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ అధికారం లోకి వచ్చి నాలుగు నెలలు గడుసున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చుడంలో పూర్తిగా విఫలమైయిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోప్పుల కుమార్,కృాష్ణగౌడ్,సరిత, పిల్లి సాయిరాం,యాదయ్య యాదవ్,లక్ష్మణ్ యాదవ్,లు పాల్గొన్నారు.

# ధనమ్మకు 'ఆల్ ది బెస్ట్'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ప్రతిభావంతురాలైన కవయిత్రి పొన్నాల ధనమ్మ రెడ్డి కి 'ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ' ఉగాది పురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. తనకు పురస్కారం రావడం పట్ల ధనమ్మ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. నగరంలోని పలు కళావేదికలపై ధనమ్మ తన కవిత్వంతో విస్మయం చేస్తుంది. కోయిలకు సహజమైన పాటలా ధనమ్మ రెడ్డి తన కవిత్వంతో సాహితీప్రపంచంలో తనదైన ముద్ర వేస్తుంది.

# బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

**నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మేకల ప్రవీణ్ యాదవ్**

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 08) : ప్రజలు కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలోనే విసుగెత్తిపోయారని, తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తారని నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మేకల ప్రవీణ్ యాదవ్ అన్నారు. బుధవారం మంచిరేవులలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే విషయం అర్థం చేసుకున్నారన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ అవసరం అందరికీ అర్థమైందన్నారు. ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీనే తిరిగి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌యాదవ్, జీడీ క్రాంతి, ఎన్.స్వామి, వెంకటేష్ ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్, కిట్టు, శ్రీరాములు, శ్రీనివాస్ ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



'కావ్య'ప్రచార హోరుః గాంధీనగర్ డివిజన్‌లో బీజేపీ ఎంపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి గెలుపు కోసం జి.కావ్యకిషన్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. కిషన్‌రెడ్డి మరోసారి సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేస్తారని కావ్య ధీమా వ్యక్తం చేసారు. కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## సీతారామాంజనేయ కళా నాట్య మండలికి శ్రీనివాస్‌యాదవ్ విరాళం

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 08) : మండల పరిదిలోని చంద్రధన గ్రామంలో సీతారామాంజనేయ కళా నాట్య మండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ రాయబారం పౌరానిక పద్య నాటకం ప్రదర్శించడం జరిగింది. పూరాణ గాథలు, సాంస్కృతిక కళలకు గ్రామీణ ప్రాంతాల్లో జీవంపోస్తున్న యువతను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ సీతారామాంజనేయ కళానాట్య మండలి సభ్యులకు 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేవారు. విరాళం రూపాయలను బండేలా దామోదర్ రెడ్డికి బుదవారం శ్రీనివాస్‌యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ మాట్లడుతూ గ్రామీణ కళలను వెలికితీసి వాటికి జీవం పోస్తున్న ప్రతి కళాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోక్తాల జంగయ్య గౌడ్, కటికల శేఖర్‌యాదవ్, నిదురం యాదయ్య, మాజీ సర్పంచ్ రాములు, రాఘవాచారి, కటికల మల్లేష్ , నిదురం చెన్నయ్య, లక్ష్మీకాంత్, నరేష్ , గణేష్, పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ ఫేజ్-2 లో మంగళవారం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు ఇంటింటికీ ప్రచారంనిర్వహించారు. ఈసందర్భంగా, అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..చక్రిపురం కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మెగిలి రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మల్కాజిగిరి ఎంపీ అభ్యర్ది రాగిడి లక్ష్మారెడ్డి లు రాఘవరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేమూరి మహేష్ గౌడ్,నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి,సారా అనిల్ కుమార్ ముదిరాజ్,బుచ్చన్నగారి శ్రీకాంత్ లు పాల్గొన్నారు.